

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు | ఆదివారం 29 అక్టోబర్ 2023 | www.navatelangana.com

పోరాటాల గడ్డ... వీరవనితల అడ్డా...

- ఎనిమిది మంది మహిళలు ప్రాతినిధ్యం
- మంత్రిగా ఉమా మాధవరెడ్డికి అవకాశం
- 8 నియోజవర్గాలలో మహిళా ఓట్లే అధికం
- ఉమ్మడి జిల్లాలో మహిళా నాయకురాళ్లు



భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మహిళలు కీలక పాత్ర పోషించారు. నిజాం కాలంలో రజాకాల దౌర్జన్యాలను ఎదుర్కోవడంలో మహిళలు ముందు ఉండి నడిచారు. ఆయుధాలు పట్టిన మహిళలు తెలంగాణ విముక్తి అనంతరం జరిగిన ఎన్నికల్లో గెలుపొంది చట్టసభల్లో తమ వాణి వినిపించారు.

నవతెలంగాణ- మిర్యాలగూడ

సీఎస్‌లో...



హక్కుల కోసం పోరాడే .. ఎర్రజెండాను ఆదరించండి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- సీపీఐ(ఎం)లో 100 కుటుంబాల చేరిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

హక్కుల కోసం పోరాడే ఎర్రజెండాను ఆదరించాలని మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి కోరారు. శనివారం పట్టణంలోని సీతారాంపురానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు 100 ముస్లిం కుటుంబాలు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సీపీఐ(ఎం)లో చేరారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను మోసగించిన బీఆర్ఎస్‌కు మళ్లీ ఓటు అడిగే అర్హత లేదన్నారు.ప్రజలకు అనేక హామీలు ఇచ్చి మోసగించినటువంటి బీఆర్ఎస్‌కు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.బీ ఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఈ రాష్ట్రంలో ఒకరికొకరు సహకరించుకుంటూ రహస్య ఒప్పందాన్ని కొనసాగిస్తూ ప్రజలను మోసగిస్తున్నాయన్నారు. కుట్రలతో ఎంతో కాలం అధికారం చలాయించలేరని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. ముస్లిముల హక్కుల పరిరక్షణ కోసం పోరాటాలు చేస్తామని చెప్పారు.అన్ని వర్గాల ప్రజలు ఎర్రజెండా నీడలో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్, టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, సీనియర్ నాయకులు గాదె పద్మ, వీరాచారి, హరిబాబు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



సీఎం సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- నేడు కోదాడ, తుంగతుర్తి, ఆలేరులో ప్రజాఆశీర్వాద సభలకు హాజరుకానున్న కేసీఆర్



స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేయాలి

- అడిషనల్ డీసీపీ వి.రవికుమార్
- సీఏపీఎఫ్ బలగాల కవాతు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు వేయాలని అడిషనల్ డీసీపీ వి.రవికుమార్ అన్నారు. ఎన్నికల నిర్వహణపై శనివారంచౌటుప్పల్ పట్టణంలో సీఏపీఎఫ్ బలగాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు వేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. అవాంఛనీయమైన ఘటనలు జరిగితే ఎన్నికల కమిషన్ తీసుకొచ్చిన సీవిజిల్, టోల్ ఫ్రీ నెంబర్ 1950 పై కాల్ చేయాలని పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై పరిష్కారం చేస్తామన్నారు సీఏపీఎఫ్, పారా మిలిటరీ బలగాలతో తంగడపల్లి రోడ్డు నుండి బస్టాండ్ ప్రాంతం చిన్న కొండూరు రోడ్డులో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఏసీపి వై.మొగలయ్య, చౌటుప్పల్ పట్టణ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు దేవేందర్, మోహన్ సబ్ ఇన్‌స్పెక్టర్లు యాదగిరి, ధనుంజయ, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉల్లి @80



'ఏమికొనేటట్టులేదు... ఏమి తినేటట్టు లేదునాగులో నాగన్న... ధరలిట్లా మండబట్టే నాగులో నాగన్న.... ఆలుదిగి ఈలెక్కే వీళ్లుదిగి వాళ్ళలెక్కే ఎవరెక్కినగాని నాగులో నాగన్న... ధరలిట్లా మండబట్టే నాగులో నాగన్న...' అని మూడు దశాబ్దాల కింద పాలకుల పాలన తీరుపై ప్రజల కష్టాలపై ఒక కవి రాసిన పాట చందంగా రోజురోజుకు ఉల్లిగడ్డ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. గతంలో ఉల్లి ధర పెరిగి ప్రభుత్వాలనే కూల్చేసిన వైనంపై 'నవతెలంగాణ' ప్రత్యేక కథనం

- గతంలో ప్రభుత్వాలను కూల్చిన ఉల్లి
- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపంతోనే ధరల పెరుగుదల

నవతెలంగాణ-మఠంపల్లి

పేదవాడి చలవగడ్డ ఉల్లి.ఉల్లి లేనిదే ముద్ద దిగదు.అన్ని రకాల వంటల్లోనూ వాడేది ఉల్లి.పేదవాడు కూర లేకున్నా గంజిలోనూ ఉల్లిగడ్డ నంజుకుని తినే రోజులు ఇంకా పోలేదు.రోజురోజుకు పెరిగిపోతున్నాయి.నేడు తెలంగాణతో బాటు కొన్ని రాష్ట్రాల్లో కిలో రూ.40 నుండి రూ.80కి ఉల్లి ధర చేరింది.రానున్న రెండు,మూడు నెలల్లో ఇంకా పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, వంటి రాష్ట్రాల్లో ఉల్లిపాయలు ఎక్కువగా పండిస్తారు. ఇటీవల కాలంలో ఆయా రాష్ట్రాల్లో ఉల్లి పంటలు తగ్గిపోయాయి.సరైన మార్కెట్ సౌకర్యం లేకపోవడం,నిల్వ చేసుకునేందుకు శీతల గడ్డంగులు లేకపోవడం వెరసి రైతులు పంటలు వేసుకునేందుకు

మిగతా సీఎస్‌లో...

c m y k

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని జువ్విగుడెం పీపీసీ సెంటర్ ను డీఆర్‌డీఓ సరస్వతి శనివారం సందర్శించి తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ తాలు ఉన్న ధాన్యాన్ని తప్పకుండా తుర్పాల పట్టాలని తెలియజేశారు. ఆమె వెంట ఏపియం డి. మైసేశ్వరరావు, సిసి జ్యోతి ఉన్నారు.



కాంగ్రెస్‌లో 100 కుటుంబాలు చేరిక

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



కనగల్ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. జి.ఎడవల్లి గ్రామానికి చెందిన 100 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం నల్గొండ పట్టణంలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, కనగల్ మండల అధ్యక్షుడు గడ్డం అనుఫ్ రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి హస్తం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో వార్డు మెంబర్ పర్సనబోయిన వెంకటేశం, కర్నాటి సత్తయ్య, కట్ట కృష్ణయ్య ,కురివి ముత్తయ్య, కట్ట కరుణయ్య, బొమ్మనబోయిన వెంకన్న, గంట కాశమ్మ, దొమ్మేటి సత్యమ్మ, కొత్త పార్వతమ్మ, గడ్డం నాగమ్మ, దొమ్మేటి తిరుపతమ్మ, లింగమ్మ తదితరులు ఉన్నారు.

ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు

- ఎస్పీ అపూర్వ రావు

నవతెలంగాణ-నిడమనూరు



ప్రశాంతవాతావరణంలో నామినేషన్ల స్వీకరణ కొనసాగేలా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎస్పీ అపూర్వరావు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించి నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల నియమాలని ఉల్లంఘిస్తే కటిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్‌కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అమె వెంట సీఐ గాంధీనాయక్,నిడమనూరు తహసీల్దార్ కృష్ణయ్య, నిడమనూరు, హాలియా ఎస్సైలు గోపాలరావు, శోభన్‌బాబు తదితరులు ఉన్నారు.

పద్మశాలి సంఘం అధ్యక్షునిగా బిక్షమయ్య

నవతెలంగాణ-చండూర్



పట్టణ పద్మశాలి అధ్యక్షుడిగా చండూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన గుర్రం బిక్షమయ్య శ్రీ మార్కండేయ ఆలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో పద్మశాలీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. గౌరవాధ్యక్షులుగా పులిపాటి ప్రసన్న, ఉపాధ్యక్షులుగా జూలూరు ఆంజనేయులు, పున్న ధర్మేందర్, గంజి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా గంజి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా కర్నాటి మార్కండేయ చెరుపల్లి అంజయ్య, ప్రచార కార్యదర్శిగా చిట్టిపూలు వెంకటేశం,కోశాధికారిగా చిలుకూరి రామ్మూర్తి, కార్యవర్గ సభ్యులుగా కోమటి వీరేశం," రావిరాల ఓంకారం,శ్రీనివాస్, ఏలే సుధాకర్, చెరిపెల్లి రమేష్, కర్నాటి శ్రీనివాసులు, రాపోలు సత్తయ్య, చెరుపల్లి కృష్ణయ్య, తిరందాసు గోపాల్, ఆనంద వీరేశం, కలిమికుండా మహేష్ లను ఏకగ్రీవ ఎన్నుకున్నారు. రాపోలు నారాయణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో దేవాలయాల ట్రస్ట్ కమిటీ చైర్మన్ కోమటి వీరేశం, దేవాలయాల కమిటీ చైర్మన్ రావిరాల నగేష్, కౌన్సిలర్లు గుంటి వెంకటేశం,చిలుకూరి రాధిక శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ జూలూరు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కలిమికుండా పారిజాత జనార్ధన్,తదితరులు పాల్గొన్నారు.

పవన్ కుమార్ , రామలింగేశ్వర ప్రసాద్‌లకు డాక్టరేట్ ప్రధానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

డా.ఎం శ్రీ లక్ష్మి పర్యవేక్షణలో " ఇంపాక్ట్ ఆఫ్ ఎలక్ట్రానిక్ వర్డ్ ఆఫ్ మౌత్ ఆన్ బయింగ్ బిహేవియర్ ఆఫ్ స్మార్ట్ ఫోన్ కన్స్యూమర్స్ విత్ రిఫరెన్స్ టు హైదరాబాద్ అండ్ సికింద్రాబాద్ ఇన్ తెలంగాణ " అనే అంశంపై పరిశోధించి పరిశోధన పత్రాన్ని సమర్పించినందుకు గాను. శనివారం .దేవరకొండ పవన్ కుమార్ , రామలింగేశ్వర ప్రసాద్ లకు ఎం జి యు డాక్టరేట్ పట్టా అందజేశారు.. ఆన్లైన్లో వ్రాసుకునే రివ్యూల ప్రభావం కొనుగోలుపై ఉందని, వినియోగదారులు ఆన్లైన్ రివ్యూలను ప్రామాణిక సూచనగా భావిస్తున్నట్లు, వాటి ప్రభావం ఫోన్ల కొనుగోలుపై అత్యధికంగా ఉంటుందని తన పరిశోధనలో తేలిందన్నారు. ఆచార్య అలువాల రవి పర్యవేక్షణలో " ఏ స్టడీ ఆన్ ఇన్వెస్టర్స్ పర్సెప్షన్ టు వర్డ్స్ ఇన్వెస్ట్మెంట్ ఇన్ ఇండియన్ క్యాపిటల్ మార్కెట్ - విత్ రిఫరెన్స్ టు హైదరాబాద్ డిస్ట్రిక్ట్ ఇన్ ద స్టేట్ ఆఫ్ తెలంగాణ." అంశంపై పరిశోధించి పరిశోధన పత్రాన్ని సమర్పించినందుకు డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మధుపరులు 25 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్కులు అత్యధికులు స్టాక్ మార్కెట్లో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తున్నట్లు, 40,000 పైబడిన వారు అత్యధికులు బ్యాంకులు, ఎల్ ఐ సి, మ్యూచువల్ ఫండ్స్ వంటి వాటి పట్ల మక్కువ చూపుతున్నారన్నారు. తన పరిశోధన ద్వారా మధుపరులు రిస్క్ ఫ్రీ ఇన్వెస్ట్మెంట్స్ కి మార్గదర్శకమవుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

ఎన్నికల మేనిఫెస్టోలో చేతి వృత్తిదారుల సమస్యలను చేర్చాలి

- బండ శ్రీశైలం, గంజి మురళీధర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో చేతివృత్తిదారుల సంక్షేమం వృత్తి రక్షణ కోసం జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధుల వాటా పెంచాలని వృత్తిదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండ శ్రీశైలం, జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలో జరిగిన చేతి వృత్తిదారుల సంఘం సమావేశం దొడ్డి కొమురయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తి దారులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేసి వాటికి పాలకమండలి ఏర్పాటు చేసి విధి విధానాలు ప్రకటించాలని అన్నారు. వృత్తిదారులలో ఉన్న నిరుపేదలకు గృహలక్ష్మి పథకం అమలు చేయాలి,అన్ని వృత్తుల వారికి బీసీ బందు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి వృత్తిదారునికి రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలి, భూమిలేని వృత్తిదారులందరికీ మూడు ఎకరాల భూమి ఇవ్వాలిని కోరారు. అంతేకాకుండా ప్రతి వృత్తిదారునికి రూ.10 లక్షల జీవిత బీమా ఇవ్వాలి, గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలి, చేతి వృత్తిదారుల కుటుంబాలకు విద్యా వైద్యం ఉచితంగా అందించాలని పై డిమాండ్లన్నింటినీ వివిధ రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్న ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వృత్తి సంఘాల నాయకులు అవిశెట్టి శంకరయ్య, కందగట్ల గణేష్, కొండ వెంకన్న, శ్రీనివాస్, పెద్దలు, మల్లేశం, ఐలయ్య, కర్నాటి శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు

డ్రైవర్‌ను శిక్షించి, కుటుంబాలను ఆదుకోవాలి

- బండ శ్రీశైలం

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని దయ్యాల గండి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి కారకులైన డ్రైవర్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని, చనిపోయిన గొర్రెలకు నష్ట పరిహారం చెల్లించాలని, వారి కుటుంబాలను ఆదుకోవాలని వృత్తి సంఘాల జిల్లా గౌరవ అధ్యక్షులు బండ శ్రీశైలం శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చనిపోయిన ప్రతి గొర్రెకు రూ.10వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు.అనేక ప్రాంతాలలో తరచు ఏదో ఒకచోట ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోకపోవడంతోనే తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావృత్తమవుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే డ్రైవర్‌ను శిక్షించి పెంపకందార్ల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

కేసీఆర్ తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ

సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని, ఓటు ద్వారా మళ్లీ ఆయన్ను సీఎంగా కాపాడుకోవాల్సిన బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలు, తెలంగాణ ప్రజలపై ఉందని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్‌హాల్‌లో దేవరకొండ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకటి బతుకులుగా, గొర్రెల మందను తోడేళ్లకు అప్పగించినట్లుగా అవుతుందన్నారు. గత ఐదు సంవత్సరాలు పార్టీలకతీతంగా ప్రజల సంక్షేమ, అభివృద్ధి కోసం పనిచేశామన్నారు.'కేసీఆర్ చచ్చుడో-తెలంగాణ తెచ్చుడో'అన్న నినాదంతో పనిచేసి తెలంగాణ తెచ్చామన్నారు.సాగు,తాగు నీరందించి ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన నాయకుడు కేసీఆర్ ఉన్నారు. ఎన్నికలు వచ్చేసరికి కాంగ్రెస్ వారు కండువాలను దులుపుకొని అది చేస్తాం ,ఇది చేస్తాం అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని ఆ రోపించారు. కాంగ్రెస్ నమ్మి ఓటు వేస్తే కరెంటు ఉండదని, కర్ణాటక రైతులు నమ్మి ఓటు వేస్తే రెండు గంటలు కరెంటు ఇవ్వకపోవడంతో అక్కడి రైతులు విద్యుత్ కార్యాలయాలపై దాడులు, ధర్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి కార్యకర్తా పార్టీ కోసం పనిచేసి రోజుకు 2 వేల ఓట్ల మెజార్టీ తేవాలన్నారు.బీఆర్ఎస్ దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీన సీఎం కేసీఆర్ బహిరంగ సభ ఉంటుందన్నారు. నియోజకవర్గంలో 80 వేల మంది బహిరంగ సభకు వస్తారన్నారు.ఈ సమావేశంలో గుత్తా అమిత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్, గాజుల ఆంజనేయులు ,ఎంపీపీలు మారవరం సునీత జనార్ధన్‌రావు, వంగాల ప్రతాపరెడ్డి,జెడ్పీటీసీ మార్పాకుల అరుణ సురేష్‌గౌడ్, చింతపల్లి సుభాష్,మున్సిపల్ వైస్‌చైర్మెన్ రెహత్‌అలీ, పీఏసీఎస్ చైర్మెన్లు పల్లా ప్రవీణ్‌రెడ్డి, మాధవరం శ్రీనివాసరావు, వల్లపురెడ్డి, టీవీఎన్.రెడ్డి,కంకణాల వెంకట్‌రెడ్డి, ముత్యాల సర్వయ్య, కేసాని లింగారెడ్డి, నీల రవికుమార్ పాల్గొన్నారు.



గుణపాఠం చెప్పేందుకు ప్రజల సన్నద్ధమవుతున్నారు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రగతి విరోధకులకు ఎన్నికల్లో సరయిన గుణపాఠం చెప్పేందుకు తెలంగాణా ప్రజలు సన్నద్ధమౌతున్నారని నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పేర్కొన్నారు. అధికారాన్ని అనుభవించినంత సేపు అనుభవించి ఎన్నికల సమయంలో ప్రగతి విరోదకుల చెంతకు చేరిన వారిని ప్రజలు ఎవగించుకుంటున్నారని ఆయన అన్నారు.శనివారం నల్లగొండ పట్టణంలోని 30,29,31 వార్డులలో జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా మహిళలు గుక్కెడు నీళ్ల కోసం కోసేడు దూరం నడిచి అరిగోస పడ్డారని ఆయన చెప్పారు. అటువంటి దుర్భర పరిస్థితులను గమనించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికీ మంచి నీరు సరఫరా చేశారన్నారు. ఆరు గ్యారెంటీలు అంటూ ప్రజల ముందుకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రజలను వంచన చేస్తుందన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, స్థానిక కౌన్సిలర్లు మారగోని నవీన్ గౌడ్, కొమ్ము నాగలక్ష్మి, భక్త ఆంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ నేలపట్ల రమేష్, కొమ్ము శంకర్, మిరియాల స్వామి, సిరాజ్ ఫయాజ్, తో పాడు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం | అక్టోబర్ 29,2023 | www.navatelangana.com

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నూతనకల్

నేడు తిరుమలగిరి లో జరగబోయే తుంగతుర్తి నియోజకవర్గ సమర శంఖరావం సభ విజయవంతం చేయాలని జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి కోరారు.శనివారం మండలపరిధిలోని శిల్పకుంట్లలో బీఆర్ఎస్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.సీఎం కేసీఆర్ హాజరయ్యే సభను విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంపల్లి రాంరెడ్డి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్యగౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పులుసు లింగమల్లయ్య, కార్యదర్శి బత్తుల సురేష్, మండల నాయకులు బత్తుల విజయ్‌కుమార్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ నిర్వహణకు ప్రత్యేక తర్ఫీదు

- కలెక్టర్,ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఎన్నికల పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు రెండురోజుల శిక్షణా కార్యక్రమం ఎంతో దోహద పడుతుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అధికారి ఎస్. వెంకట్రావ్ తెలిపారు. శనివారం జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలలో పీఓ,ఏపీఓలకు ఎన్నికల రోజున నిర్వహించే విధులు,విధానాలపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, అలాగే తుంగతుర్తి కేంద్రాలలో సంబంధిత ఆర్ఓల సమక్షంలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనైనదని కలెక్టర్ తెలిపారు. మొత్తం నాలుగు నియోజక వర్గాలలో చేపట్టిన శిక్షణకు 2769 మంది పీఓలు,ఏపీఓలు హాజరు కాగా 171 మంది గైరాజరయ్యారన్నారు.గైర్హాజరు అయిన వారికి ఆర్‌పీ యాక్ట్ 26 ప్రకారం షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని, మరోమారు ఆయా నియోజకవర్గాల్లో సోమవారం శిక్షణ ఉంటుందని తప్పక హాజరు కావాలని,లేనిపక్షంలో నిబంధనలకు లోబడి సస్పెండ్ చేస్తామన్నారు.పోలింగ్ అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవీఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ,వివి ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మతు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఆర్ఓ,అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, సూర్యాపేట ఆర్‌డీఓ వీరబ్రహ్మాచారి, కోదాడ ఆర్‌డీఓ సూర్యనారాయణ, హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



కేంద్ర బలగాల వసతిని పరిశీలించిన జిల్లా ఎస్పీ



నవతెలంగాణ-తిరుమలగిరి

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో జిల్లా బందోబస్తు విధులు నిమిత్తం పారామిలిటరీ బలగాలు జిల్లాకు రావడం జరిగినది. తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో విధులు నిర్వర్తించనున్న కేంద్ర బలగాల సిబ్బందికి తిరుమలగిరి మండల కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల నందు వసతి ఏర్పాటు చేయడం జరిగినది. ఈ మేరకు శనివారం సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే వారి వసతి, సదుపాయాలను పరిశీలించి ఎలాంటి సమస్య ఉన్న నేరుగా సంప్రదించాలని తెలిపినారు. కేంద్ర బలగాల సిబ్బంది, అధికారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలని సంభందిత సర్కిల్ ఇన్స్పెక్టర్ ను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, డి.ఎస్.పి నాగభూషణం, సీఐ శివ శంకర్, ఎస్సై లు ప్రసాద్, సైదులు ఉన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తిరుమలగిరి మండల కేంద్రంలో పర్యటన సందర్భంగా బహిరంగ సభ వద్ద భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలాలు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేసి ఎక్కడ కూడా సమస్యలు తలెత్తకుండా పని చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ, పునరుద్దరణ, వాహనాల మళ్లింపు, పార్కింగ్ స్థలాల వద్ద వాహనాల నిలిపివేత లాంటి అనేక అంశాల పై సిబ్బందికి సూచనలు చేసినారు. బందోబస్తు నందు 5 గురు డి.ఎస్.పి లు, 10 మంది ఇన్స్పెక్టర్ లు, 42 మంది ఎస్సై లు మొత్తం 400 మంది సిబ్బంది బందోబస్తు విధులు నిర్వర్తించనున్నారు.

రాష్ట్రాన్ని మళ్ళీ దోపిడీ వర్గాలకు అప్పజెప్పొద్దు

నవతెలంగాణ-కోదాడరూరల్



రాష్ట్రానికి మళ్ళీ దోపిడీ వర్గాలకు అప్పజెప్పొద్దని మాజీ ఐఏఎస్ అధికారి ఆవునూరి మురళి అన్నారు.జాగో తెలంగాణ ఆధ్వర్యంలో జిల్లాలో రెండువ రోజు కొనసాగుతున్న ఓటు చైతన్య యాత్ర కార్యక్రమం నియోజకవర్గకేంద్రానికి శనివారం చేరుకుంది.యాత్రకు వామపక్షనాయకులు, విద్యావంతులు, మేధావులు, ప్రజలు ఓటర్ల చైతన్య యాత్రకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఓటు అనే ఆయుధంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఓడించాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తున్న యువకులపై, ప్రజలపై పోలీసులు కేసులు పెట్టి భయపెడుతున్నారని, ఇలాంటి వారిని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను చాలాచోట్ల విద్యార్థులు లేక మూసివేశారన్నారు.సీఎం కేసీఆర్‌కు ప్రజలపై ప్రేమ లేదని కుటుంబ స్వలాభమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ఆరోపించారు.మన బిడ్డల జీవితాలు మారాలంటే నాణ్యమైన విద్య, వైద్యం, ఉపాధికల్పించే వాళ్లకే ఓటు వేయాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటును వినియోగించుకోవాలని సూచించారు.ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి పదేండ్లవుతున్నా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన దాఖలాలు లేవన్నారు.పేపర్ లీకేజీలతో, పరీక్షల రద్దుతోనే కాలం దాటేస్తుంది తప్పా ఉద్యోగాల ఊసు కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎత్తలేదన్నారు.టీఎస్పీఎస్సీలో యువకులు,నిరుద్యోగులు 30లక్షల మంది అప్లై చేసుకున్నారని,కానీ కనీసం 50,000 మంది కూడా ఈరోజు వరకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జాగో తెలంగాణ, తెలంగాణ ప్రజాస్వామిక వేదిక కమిటీ సభ్యులు వినాయకరెడ్డి, నైనాల గోవర్ధన్, న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు జేవీ.చలపతిరావు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు, జేఏసీ కన్వీనర్ రాయపూడి చిన్ని, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు హన్మేష్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య, కేఎస్ ప్రదీప్, ఉదయగిరి, మట్టి మనుషులు పాండురంగారావు, డి.రవి, చందర్‌రావు,ప్రజాస్వామ్యవాదులు, విద్యావంతులు తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్యయాదవ్‌ను ఓడించాలి

నవతెలంగాణ-మునగాల



కోదాడ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి బొల్ల మల్లయ్య యాదవ్‌ను ఎన్నికల్లో ఓడిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు తెలిపారు.శనివారం కలకోవలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో దళితబంధు,బీసీబందు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు. సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ కార్యకర్తలకు తప్ప అర్హులైన వాళ్లకు ఇవ్వలేదన్నారు.ఎమ్మెల్యే అవినీతి అక్రమాలకు పాల్పడుతూ రాజకీయ విధానం లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారిపైన అక్రమ కేసులు పెట్టి దాడులు చేయించారని గుర్తుచేశారు.ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, మామిడి గోపయ్య, బట్టుపల్లి ఉపేందర్, కొంపెల్లి కోటయ్య, బట్టుపల్లి సుందరయ్య, జీడయ్య పాల్గొన్నారు.

సంక్షేమపథకాలే గాదరిని మళ్లీ గెలిపిస్తాయి

నవతెలంగాణ-తిరుమలగిరి



ఆరు దశాబ్దాల కాలంలో జరగని అభివృద్ధి కేవలం 9 ఏండ్లలోనే చేసి చూపించి మునుపెన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలు తీసుకొచ్చి తుంగతుర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసిన గాదరినే మళ్లీ గెలిపిస్తాయని పీఏసీఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్ అన్నారు.శనివారం ఆయన మాట్లాడుతూ కక్షలు, హత్యా రాజకీయాలతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గాన్ని 9 ఏండ్లలో ఊహించని అభివృద్ధి చేసి చూపిం చారన్నారు.తుంగతుర్తి నియోజకవర్గం రూపురేఖలు మార్చారన్నారు.సంక్షేమ పథకాలతో ప్రగతిపథంలో ముందుకుసాగాలంటే మూడోసారి గాదరికిశోర్‌కుమార్‌ను ప్రజలు ఆదరించి..ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఆదివారం తిరుమలగిరిలో జరిగే సీఎం కేసీఆర్ సమర శంఖారావం సభకు నియోజకవర్గవ్యాప్తంగా గ్రామ గ్రామాల నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు వేలాదిగా తరలిరావాలని కోరారు.

కార్మికుల సమస్యలపై సీఐటీయూ పోరాటాలు

నవతెలంగాణ-మేళ్లచెర్వు



మండలంలోని రామాపురం గ్రామంలో సిమెంట్ కాస్టర్ పరిశ్రమ కార్మిక సంఘం సమావేశం శనివారం నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిమెంట్ క్లస్టర్ పరిశ్రమ కార్మిక సంఘం కన్వీనర్ వట్టెపు సైదులు మాట్లాడుతూ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై సీఐటీయూ ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు, కాంతారావు, ప్రకాష్, హుస్సేన్, మరియదాసు, అంకారపు సురేష్, గోపయ్య, ఎల్.వెంకయ్య, ఆర్. లక్ష్మయ్య, తీగల శ్రీను, పి. లక్ష్మయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్,బీజేపీలను ఓడించండి

నవతెలంగాణ-గరిడేపల్లి



అవకాశవాద బీఆర్ఎస్, మతోన్మాద బీజేపీని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి షేక్ యాకూబ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని అబ్బిరెడ్డిగూడెంలో ఆ పార్టీ ప్రాంతీయ జనరల్‌బాడీ సమావేశం నిర్వహి ంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరల నియం త్రణలో పాలకులు విఫల మయ్యారని విమర్శించారు. 014లో గ్యాస్ సిలిండర్ ధర 500ఉండగా నేడు 1200రూపాయలైందన్నారు.తొమ్మిదన్నరేండ్లుగా రేషన్‌కార్డులు ఇవ్వలేదన్నారు.నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేదని, హఠాత్తుగా కేవలం 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తాననడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పందిరి వీరారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో నాయకులు రేవూరి హుస్సేన్, మంగమ్మ, సుమలత, సరోజనమ్మ, హుస్సేన్, వెంకన్న, లక్ష్మమ్మ భిక్షం, వీరస్వామి, ఉపేందర్, రాములమ్మ, బాలకృష్ణ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

పోరాటాల గడ్డ.... వీర వనితల అడ్డా..!

- ఎనిమిది మంది మహిళలు ప్రాతినిధ్యం
- మంత్రిగా ఉమా మాధవరెడ్డికి అవకాశం
- 8 నియోజవర్గాలలో మహిళా ఓట్లే అధికం
- ఉమ్మడి జిల్లాలో మహిళా నాయకురాళ్లు

నవతెలంగాణ- మిర్యాలగూడ

భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మహిళలు కీలక పాత్ర పోషించారు. నిజాం కాలంలో రజాకాల దౌర్జన్యాలను ఎదుర్కోవడంలో మహిళలు ముందు ఉండి నడిచారు. ఆయుధాలు పట్టిన మహిళలు తెలంగాణ విముక్తి అనంతరం జరిగిన ఎన్నికల్లో గెలుపొంది చట్టసభల్లో తమ వాణి వినిపించారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొదటిసారిగా 1952 లో జరిగిన ఎన్నికల నాటి నుంచి 2018 ఎన్నికల వరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలో మహిళల ప్రాతినిధ్యం ఎక్కువగానే ఉంది. ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించిన మహిళలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించింది. చట్టసభలో తమ వాణి వినిపించిన మహిళా ప్రజా పతినిధులు నేటికీ జిల్లా ప్రజల గుండెల్లో నిలిచారు. ఉమ్మడి జిల్లాలో నాటి నుంచి నేటి వరకు 8 మంది మహిళా ప్రతినిధులు చట్ట సభల్లో ప్రాతినిధ్యం వహించారు. ఇందులో ఆరుట్ల కమలాదేవి మల్లు స్వరాజ్యం ప్రముఖులుగా నిలిచారు. అరుట్ల కమలాదేవి ఆలేరు నుంచి మూడుసార్లు, మల్లు స్వరాజ్యం తుంగతుర్తి నియోజకవర్గం నుంచి రెండుసార్లు విజయం సాధించారు. నకిరేకల్ నుంచి మూసపాటి కమలమ్మ ఒకసారి గెలుపొందగా నల్గొండ నియోజకవర్గం నుండి 1985లో జరిగిన ఉప ఎన్నికల్లో టిడిపి నుంచి గడ్డం రుద్రమదేవి గెలుపొందారు. నక్సలైట్ల చేతిలో ఎలిమినేటి మాధవరెడ్డి దిరావత్ రాగ్యా నాయక్ బలైన తర్వాత వారి సతీమణులు ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి దిరావత్ భారతీయ రాగ్యా నాయక్ లకు ఎమ్మెల్యేలు పనిచేశారు. కోదాడ నుంచి పద్మావతి రెడ్డి ఆలేరు నుంచి గొంగిడి సునీత ఎమ్మెల్యేలుగా పనిచేశారు. గొంగిడి సునీత ప్రస్తుతం ప్రభుత్వ చీఫ్ గా ఉన్నారు.

మండలి డిప్యూటీ చైర్ పర్సన్ గా భారతీ రాగ్యా నాయక్

శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్‌గా దిరావత్ భారతి రాగ్యా నాయక్ పని చేసారు. 1999లో దేవరకొండ ఎమ్మెల్యేగా పనిచేసిన రాగ్యా నాయక్ నక్సల్స్ చేతిలో హత్యకు గురయ్యారు. ఆ నియోజకవర్గంలో 2002లో జరిగిన ఉప ఎన్నికల్లో రాగ్యా నాయక్ భార్య భారతి రాగ్యా నాయక్ కాంగ్రెస్ తరపున ఏకగ్రీవంగా శాసనసభకు ఎన్నికయ్యారు ఆమె రెండు సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా ఉన్నారు 2004లో జరిగిన సాధరణ ఎన్నికల్లో పొత్తులో భాగంగా దేవరకొండ సీటును సీపీఐకు కేటాయించారు. దీంతో భారతీరాగ్యానాయక్‌ను ఎమ్మెల్సీగా అవకాశం కల్పించి డిప్యూటీ చైర్‌పర్సన్‌గా నియమించారు.

మంత్రిగా ఒక్కరికే అవకాశం

1999లో భువనగిరి నుంచి ఎన్నికైన ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి గ్రామీణ అభివద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు .నక్సల్స్ దాడిలో మాధవరెడ్డి చనిపోయారు. 2000 సంవత్సరంలో జరిగిన ఉప ఎన్నికల్లో మాధవరెడ్డి భార్య ఉమా మాధవరెడ్డికి టీడీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారు. ఆమె గనులు భూగర్భ జల వనరుల శాఖ మంత్రిగా బాధితులు నిర్వర్తించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇప్పటివరకు మహిళ మంత్రిగా ఆమె నిలిచారు. 2004 -2009 ఎన్నికల్లో ఉమా మాధవరెడ్డి భువనగిరి నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014 తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆమె ఓడిపోయారు.

ఆలేరు నుంచి మహిళల ప్రాతినిధ్యం ఎక్కువ

1952 నుంచి ఇప్పటివరకు 15 సార్లు ఆలేరులో సాదరణ ఎన్నికలు, ఒకసారి ఉప ఎన్నిక జరగగా ఐదుసార్లు మహిళలు గెలుపొందారు. మూడుసార్లు ఆరుట్ల కమలాదేవి రెండుసార్లు గొంగడి సునీత ప్రాతినిధ్యం వహించారు. ఉమ్మడి జిల్లాలో మిర్యాలగూడ, మునుగోడు, సూర్యాపేట, హుజూర్‌నగర్, నాగార్జునసాగర్ నియోజవర్గాల నుంచి మహిళలకు ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించలేదు.

మహిళ ఓట్లు అధికంగా ఉన్న నియోజకవర్గాలు

నియోజకవర్గం.	మహిళలు.	పురుషులు
హుజూర్నగర్.	1,24,030	1,18,664
నకిరేకల్.	1,22,442	1,22,021
నల్గొండ.	1,21,326	1,16,487
కోదాడ.	1,21,017	1,16,257
సూర్యపేట.	1,19,576	1,15,628
నాగార్జున సాగర్.	1,15,947	1,12,613
మిర్యాలగూడ.	1,14,434	1,11,169
భువనగిరి.	1,05,958	1,05,404

మహిళలు గెలుపొందిన నియోజకవర్గాలు

ఇయర్	అభ్యర్థి.	పార్టీ
	ఆలేరు	
1952	ఆరుట్ల కమలదేవి	పిడిఎఫ్
1957	ఆరుట్ల కమలదేవి.	పిడిఎఫ్
1962	ఆరుట్ల కమలదేవి.	పిడిఎఫ్
2014	గొంగడి సునీత.	టిఆర్ఎస్
2018	గొంగడి సునీత	టిఆర్ఎస్
	తుంగతుర్తి	
1978	మల్లు స్వరాజ్యం.	సిపిఎం
1983	మల్లు స్వరాజ్యం.	సిపిఎం
	నకిరేకల్	
1972	కమలదేవి	కాంగ్రెస్
	నల్గొండ	
1985	గడ్డం రుద్రమ దేవి	టిడిపి
	భువనగిరి	
2000 (ఉపఎన్నిక)	ఉమా మాధవరెడ్డి	టిడిపి
2004	ఉమా మాధవ రెడ్డి	టిడిపి
2009	ఉమా మాధవ రెడ్డి.	టిడిపి
	కోదాడ	
2014	నల్లమొద పద్మవతి రెడ్డి	కాంగ్రెస్
	దేవరకొండ	
2002 (ఉ.ఎ)	భారతి రాగ్యా నాయక్	కాంగ్రెస్

ఉల్లి @80

భయపడుతున్నారు. ఇటీవల టమాటా ధరలు చుక్కలు చూపించాయి..మొన్నటి వరకు టమాట ధర సామాన్యుడికి దడ పుట్టించగా నేడు ఉల్లి ధర పెరిగి కొండెక్కి కూర్చుని సామాన్యుడికి అందనంత దూరంలో ఉంది. దీంతో ఉల్లిగడ్డలు కొనాలంటేనే సామాన్యుడికి కంటనీరు తెప్పిస్తుంది. దీంతో సామాన్యుడికి ఉల్లిగడ్డ కొనాలంటేనే గుండెపోటు వచ్చేలా ఉందని కొనుగోలుదారులు వాపోతున్నారు.వీటి ఉత్పత్తి తక్కువగా ఉండడమే కాక రవాణా సదుపాయం లేకపోవడంతో పాటు రైతులకు గిట్టుబాటు ధర ఖర్చు ఎక్కువగా ఉండడంతోనే ఉల్లి ధరలు మంట మండిస్తున్నాయని కొనుగోలుదారులు అంటున్నారు. దీంతో జనం మండుతున్న ఉల్లిగడ్డల ధరలను చూసి కొనాలంటేనే భయపడిపోతున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్న సామాన్యుడు వస్తువులను కొనడానికి భయపడుతున్నాడు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేరే రాష్ట్రాల నుండి ఉల్లినీ దిగుమతి చేసుకొని ఉల్లిగడ్డ రేటు తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకునేలా చేయాలని కొనుగోలు దారులు కోరుతున్నారు.నేడు ఉల్లి ధర కన్నీరుని తెప్పించడమే కాక ఎన్నికల సమీపిస్తున్న వేళ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలని వనికించబోతుంది. నెలలోఅసెంబ్లీఎన్నికలు,ఆరు నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఉల్లి ధరలు ఈఎన్నికల్లో ప్రభావితం చూపబోతున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. 1980లో కాంగ్రెసేతర జనతాపార్టీ ప్రభుత్వం ఆయాంలో రూ.100 దాటిన ఉల్లి ధర అదుపు చేయలేకపోయిందని ఇందిరాగాంధీ ఉల్లి ధర అడ్డుపెట్టుకొని తిరిగి అధికారులంలోకి వచ్చింది.ఆ ఎన్నికలను ఉల్లిపాయ ఎన్నికలు అని అంటారు.1998లో ఢిల్లీ,రాజస్థాన్ రాష్ట్రాల ఎన్నికల్లో ఉల్లి ధర రూ.50 దాటడంతో దీని ప్రభావం బీజేపీపై పడి ఆయా రాష్ట్రాల్లో ఆ పార్టీ కోలుకోకుండా పోయింది. 2010,2013లో మన్మోహన్‌సింగ్ ప్రభుత్వాన్ని సైతం ఒక కుదుపు కుదిపేసింది. ఉల్లి ధరలు పెరగడానికి కారణం కేంద్ర,రాష్ట్ర పాలకుల మధ్య సరియైన అవగాహన లేకపోవడం,ఉల్లి పండించే రైతులను ప్రోత్సహించకపోవడం వంటి అనేక రకాల కారణాలు వెంటాడుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.ఉల్లిపాయ ధర ప్రజలకు పెద్ద సమస్య అయితే పాలకులకు సైతం చిక్కులు తెచ్చి పెడుతుంది.గతంలో ప్రభుత్వాలనే మార్చిన ఉల్లి ధర రానున్న 2023 ఎన్నికల్లో కేంద్రపాలకుల ప్రజా వ్యతిరేకమైన అనేక సమస్యలతో పాటు,రాజ్యాంగ విచ్ఛిన్నం చేస్తున్న తీరుతోపాటు ఉల్లి ధర ప్రధాన అస్త్రాలు కానున్నాయి.

ఓటింగ్ శాతం పెంచే దిశగా సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు

- ఓటు హక్కుపై అవగాహన కలిగి ఉండాలి
- సెల్ఫీ పాయింట్ నందు ఫొటో దిగినకలెక్టర్, అదనపు కలెక్టర్లు



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఓటింగ్ శాతం పెంచే దిశగా స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు అవశ్యకతపై నియోజక వర్గాలకు 12 చొప్పున సెల్ఫీ పాయింట్స్‌ను పంపిణీ చేయనున్నట్టు కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ అన్నారు.శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింటు వద్ద సెల్ఫీ దిగారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో నియోజక వర్గాలు అలాగే మండలాల్లో ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలలో సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేసి ఓటు ఆవశ్యకత పై ప్రజలకు అవగాహన కలిగే విదంగా ఏర్పాటు ఐవీ ఓట్ బికాస్ ఐలవ్ సూర్యాపేట చేస్తున్నామని తెలిపారు.ఈ సెల్ఫీ పాయింట్‌లో ఈవీల్ ఓట్ బికస్ ఐ లవ్ సూర్యాపేట, కోదాడ, తుంగతుర్తి, హుజూర్‌నగర్ అనే విదంగా సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమని, అర్హత ఉన్న ప్రతిఓటరూ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఇప్పటికే జిల్లాలోని నియోజకవర్గాలలో ఓటు ఆవశ్యకతపై టీఎస్ఎస్ కళాబృంద సభ్యులచే కళాప్రదర్శనాల నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో నియోజక వర్గాలకు పంపిణీ అవుతున్న సెల్ఫీ పాయింట్స్‌ను పరిశీలించి సెల్ఫీ పాయింట్‌లో అదనపు కలెక్టర్లు ప్రియాంక, వెంకట్‌రెడ్డిలతోకలిసి కలెక్టర్ ఫొటో దిగారు.ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి,జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించిన ఎస్పీ



నవతెలంగాణ-కోదాదరూరల్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల ప్రక్రియ భాగంగా పట్టణంలోని అధికారి కార్యాలయం ఆర్డీవో కార్యాలయాన్ని ఎస్పీ రాహుల్‌హెగ్డే శనివారం పరిశీలించారు. నవంబర్ 3 నుండి 10 వరకు నామినేషన్లు వేయడానికి వచ్చే వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా వసతులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.వాహనాల పార్కింగ్, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు వారిని ముందస్తు చర్యలు తీసుకోవాల్సిందిగా సిబ్బందిని ఆదేశించారు.ముందుగా కట్టకొమ్ముగూడెం రహదారి సమీపంలో ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ సభాస్థలిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, అడిషనల్ ఎస్పీ ప్రకాష్‌యాదవ్, డీఎస్పీ నాగేశ్వరరావు, తహసీల్దార్ సాయిగౌడ్, రెవెన్యూ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ జిల్లాలోని 12 స్థానాల్లో హస్తందే గెలుపు


- అందరూ కష్టపడి అనిల్‌రెడ్డిని గెలిపించాలి
- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ -భువనగిరిరూరల్

నల్గొండ జిల్లాలోని 12 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం భువనగిరి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. కాగా ఇరువురు పుష్పగుచ్ఛల అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ నాయకులకు కోసం కాకుండా 4 కోట్ల మంది ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ ఉందని, నల్గొండ జిల్లాలోని 12 స్థానాల్లో హస్తందే అని, భువనగిరిలో 40 ఏళ్ల చరిత్ర తిరగరాయాలని కోరారు. ఎంత కష్టపడాలన్న 33 రోజులు మాత్రమే ఉందని, పోలింగ్ వరకు ప్రతి గ్రామంలో ప్రచారం చేస్తాను. ఒక్కసారి కాంగ్రెస్ కు ఓటు వేయ్యండి తర్వాత ఐదేళ్లు మీకోసం కష్టపడతామన్నారు.' నాకు ఉన్న 27 ఏళ్లఅనుభవంతో చెబుతున్న కాంగ్రెస్ గెలుపు మీ బాధ్యత' అని, అనిల్ రెడ్డి ఈ సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ ఫలాలు కొనసాగాలంటే కేసీఆర్ నాయకత్వమే కావాలి



- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుకుంటున్నారని సంక్షేమ ఫలాలు కొనసాగాలంటే కావాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 45, 46, 43 వార్డుల చెందిన బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు 400 మందికి పైగా మూకుమ్మడిగా ఆ పార్టీకి రాజీనామా చేసి పల్ రెడ్డి నరేందర్ రెడ్డి, సట్టు కిరణ్, నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కంచర్ల వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అదేవిధంగా నల్లగొండలో అన్ని వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరు కూడా నల్గొండలో మళ్ళీ గులాబీ జెండా ఎగరాలని ఊరు వాడ ఏకమై బిఆర్ఎస్ పార్టీ కి మద్దతు తెలియజేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, రహీం ఖాన్, మల్లికాంబ, రమాదేవి తదితరులు ఉన్నారు.

నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖచిత్రం

- రెండు పర్యాయాలు టీడీపీలో ఐదు
- పర్యాయాలు కాంగ్రెస్‌లో జానారెడ్డి గెలుపు
- ఈసారి గెలువరిదో..!

నవతెలంగాణ-పెద్దవూర

నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాలలో నాగారర్జునసాగర్ ఒకటి. 2007లో చేయబడిన నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ ప్రకారము ఈ నియోజకవర్గం 5 మండలాలు ఉన్నాయి. నియోజకవర్గం పరిధిలోని మండలాలు గుర్రంపోడ్,పెద్దవూర,అనుముల, త్రిపురారం,నిడమనూరు మండలాలు. తెలంగాణ ఏర్పడిన తరువాత తిరుమలగిరిసాగర్,మాడుగులపల్లి మండలంలోని 10 గ్రామాలు కలిశాయి.

2009 ఎన్నిక ల్లో అత్యధికంగా 20 మంది పోటీ

2009 శాసనసభ ఎన్నికలలో సాగర్ నియోజకవర్గం నుండి అత్యధికంగా 20 మంది పోటీలో ఉన్నారు.అందులో తెలుగుదేశం తరపున తేరా చిన్నపరెడ్డి, కాంగ్రెస్ తరపున కుందూరు జానారెడ్డి, ప్రజారాజ్యం నుండి రామచంద్రనాయక్, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా శ్రీనివాస్‌యాదవ్, లోక్‌సత్తా తరపున టి.రజనీకాంత్ పోటీచేశారు.

1 .కుందూరు జానారెడ్డి కాంగ్రెస్ 67958
2. తెర చిన్నప్పరెడ్డి తె.దే.పా. 61744
3. ఇస్లావత్ రామచందర్ నాయక్ ప్రజారాజ్యం పార్టీ 8600
4. కట్టా యాదయ్య బహుజన్ సమాజ్ పార్టీ 4639
5. బొలిగొర్ల శ్రీనివాస యాదవ్ భా.జ.పా. 1773
6. చెరక మల్లికార్జున గౌడ్ బి.సి. యునైటెడ్ ఫ్రంట్ 1229
7. జి. రతన్ కుమార్ స్వతంత్ర 1180
8. నిమ్మల ఇందిర స్వతంత్ర 992
9. ధనవత్ శ్రీనివాస నాయక్ స్వతంత్ర 867
10. వడ్లమూడి సౌదామిని స్వతంత్ర 754
11. తేర రజనీకాంత్ లోక్ సత్తా పార్టీ 713
12. పి. రామలింగారెడ్డి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా 633
13 .జూలకంటి వెంకటేశ్వరరెడ్డి స్వతంత్ర 582
14. జక్కుల చిననరసింహ స్వతంత్ర 495
15. ఉడుతూరి విష్నువర్ధన్ రెడ్డి స్వతంత్ర 450
16. జక్కల వెంకటేశ్వర్లు స్వతంత్ర 434
17. మాలోతు కోట్యానాయక్ ప్రజాశాంతి పార్టీ 392
18. గంటెకపు వెంకటయ్య స్వతంత్ర 374
19. కనకరాజు సామేలు స్వతంత్ర 333
20. విరిగినేని అంజయ్య స్వతంత్ర 272 ఓట్లు లభించాయి.



నియోజకవర్గ ప్రముఖులు

కుందూరు జానారెడ్డి రాజకీయ రంగ ప్రవేశం

నాగార్జునసాగర్ నియోజక వర్గ ప్రముఖులు కుందూరు జానారెడ్డి అప్పట్లో చలకుర్తి నియోజకవర్గంగా 1975లో రాజకీయరంగ ప్రవేశం చేసిన జానారెడ్డి, 1983,1985,1989,1999,2004, 2009,తర్వాత తెలంగాణ ఏర్పడిన తరువాత 2014లో విజయం సాదించారు.1978లో జయప్రకాశ్ నారాయణ్ స్ఫూర్తితో జనతాపార్టీ తరపున పోటీచేసి నిమ్మల రాములు చేతిలో ఓడిపోయారు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత ఆ పార్టీలో చేరి 1985లో రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. 1988లో టీడీపీకి రాజీనామా చేసి ప్రత్యేకంగా తెలుగునాడు పార్టీ స్థాపించారు. ఆ మరుసంవత్సరమే తెలుగునాడును కాంగ్రెస్‌లో విలీనం చేసి, కాంగ్రెస్ తరపున పోటీచేసి శాసనసభకు ఎన్నికయ్యారు.1994లో కాంగ్రెస్ తరపున పోటీచేసి రామ్మూర్తియాదవ్ చేతిలో పరాజయం పొందారు. ఆ తర్వాత 1999 నుంచి నాగార్జునసాగర్ నియోజకవర్గంగాఏర్పాటైంది.1999నుంచి 2004 ఎన్నికలలో విజయం సాధించి రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిపదవులు పొందినాడు. గతంలో సినిమాటోగ్రఫీ వ్యవసాయ శాఖామంత్రిగా పనిచేసిన జానారెడ్డి ప్రస్తుతం మాజీ మంత్రిగా కొనసాగుతున్నారు.

పెద్దవూర నియోజకవర్గం వున్నప్పుడు

1962లో సీపీఐ నుంచి పి.పర్వతరెడ్డి, కాంగ్రెస్ నుంచి జీఎస్‌రెడ్డి పోటీ చేయగా పర్వతరెడ్డి 2292 స్వల్ప మెజారిటీతో గెలిచారు. ఆ తర్వాత చలకుర్తి నియోజకవర్గంగా ఏర్పాటు చేసిన తరువాత 1967లో ఇండిపెండెంట్‌గా నిమ్మల రాములు, సీపీ(ఐ)ఎం నుంచి ఎం.ఆదిరెడ్డి పోటీచేయగా నిమ్మల రాములు 6656 తేడాతో గెలిచారు.1972లో కాంగ్రెస్ నుంచి నిమ్మలరాములు, ఇండిపెండెంట్‌గా ఎం.ఆదిరెడ్డి పోటీచేయగా నిమ్మల రాములు 12896 మెజార్టీ సాధించారు.1978 లో కాంగ్రెస్ నుంచి నిమ్మల రాములు, జనతా పార్టీనుంచి కుందూరు జానారెడ్డి పోటీచేయగా నిమ్మల రాములు 14,177 మెజార్టీ సాదించారు.1983 లో టీడీపీ నుంచి కుందూరు జానారెడ్డి, టీడీపీ నుంచి నిమ్మల రాములు పోటీ చేయగా జానారెడ్డి 5,930 మెజార్టీ సాదించారు. 1985లో టీడీపి నుంచి కుందూరు జనారెడ్డి, కాంగ్రెస్ నుంచి డీఆర్.నాయక్ పోటీచేయగా జానారెడ్డి 28,889 మెజార్టీ సాధించారు.1989లో కాంగ్రెస్ నుంచి జానారెడ్డి, టీడీపీ నుంచి గోపగాని నరసయ్య పోటీ చేయగా జానారెడ్డి15069 మెజారిటీ సాధించారు.1994లో టీడీపీనుంచి గుండెబోయిన రామ్మూర్తియాదవ్, కాంగ్రెస్ నుంచి జానారెడ్డి పోటీచేయగా రామ్మూర్తి యాదవ్ 2621 స్వల్ప మెజారిటీ సాధించారు.1999లో కాంగ్రెస్ నుంచి జానారెడ్డి, టీడీపీ నుంచి రామ్మూర్తియాదవ్ పోటీ చేయగా జానారెడ్డి 20,664 ఓట్లు మెజారిటి సాధించారు.2004లో కాంగ్రెస్ జానారెడ్డి, టీడీపీ నుంచి రామ్మూర్తి యాదవ్ పోటీ చేయగా జానారెడ్డి 28,772 మెజారిటీ సాధించారు. ఆ తర్వాత 2009 లో చలకుర్తి రద్దుచేసి నాగార్జునసాగర్ నియోజకవర్గం ఏర్పాటు చేశారు. అప్పుడు జరిగిన ఎన్నికలో కాంగ్రెస్ నుంచి జానారెడ్డి, టీడీపీ నుంచి తేరా చిన్నపరెడ్డి పోటీ చేయగా జానారెడ్డికి 6214 స్వల్ప మెజారిటీ వచ్చింది.2014 లో కాంగ్రెస్ నుంచి జానారెడ్డి టీఆర్ఎస్ నుంచి నోముల నర్సింహయ్య పోటీ చేయగా జానారెడ్డి 16,467 మెజారిటీ సాధించారు.2021 లో కాంగ్రెస్ నుంచి జానారెడ్డి, టీఆర్ఎస్ నుంచి నోముల నర్సింహయ్య పోటీ చేయగా నర్సింహయ్య7,171 మెజారిటీ సాధించారు.2021ఉప ఎన్నికలో టీఆర్ఎస్ నుంచి నోముల భగత్, కాంగ్రెస్ నుంచి జానారెడ్డి పోటీచేయగా భగత్ 18,872 మెజార్టీ సాధించారు. మొత్తంగా జానారెడ్డి కాంగ్రెస్‌లో ఐదు సార్లు, టీడీపీలో రెండు సార్లు విజయం సాధించిగా నాలుగు సార్లు ఓటమి పాలయ్యారు.

2023లో ఓటర్లు మండలాల వారీగా..

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మొత్తం 2 లక్షలా 22 వేలా 845 ఓటర్లున్నారు. వీళ్ళలో 109907 మంది పురుషులు కాగా, 112 938 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.నియోజకవర్గంలో మొత్తం ఏడు మండలాలున్నాయి. గుర్రంపోడు, పెద్దవూర, తిరుమలగిరిసాగర్,మాడుగులపల్లి, నిడమనూరు, అనుముల, త్రిపురారం మండలాల పరిధిలో నాగార్జునసాగర్ నియోజకవర్గం విస్తరించి వుంది.

మండలాల వారీగా ఓటర్లు

గుర్రంపోడు మండలంలో మొత్తం 50బూత్‌లు,35804 మంది ఓటర్లు ఉండగా అందులో పురుష ఓటర్లు 17,869, మహిళా ఓటర్లు 17933 ఇతరులు 02 వున్నారు.పెద్దవూర మండలంలో 54 బూత్‌లు మొత్తం ఓట్లు 44 వేలా 121అందులో పురుషులు 21659 మహిళలు 22453, ఇతరులు నలుగురు వున్నారు.తిరుమలగిరి మండలంలో 44 బూతులు మొత్తం 32370మంది ఓటర్లు ఉన్నారు.అందులో పురుషులు 16225, మహిళలు16143ఇతరులు ఇద్దరు వున్నారు.అనుముల మండలంలో44 బూతులు మొత్తం ఓట్లర్లు 34,839, ఇతరులు ముగ్గురు ఉన్నారు.నిడమనూరు మండలంలో 47 బూత్‌లు మొత్తం ఓట్లు 34 వేల 464 మంది ఓటర్లు ఉన్నారు.మాడుగులపల్లి మండలంలోని పది గ్రామాలు సాగర్ నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి.ఈ గ్రామాలన్నింటిలో కలిపి 7 వేల 225 ఓటర్లు వున్నారు.త్రిపురారం మండలంలో 48 బూత్‌లు మొత్తం 33 వేల 842 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 17079, మహిళలు 17339మంది, ఇతరులు ఒక్కరు ఉన్నారు.మొత్తం మీద 3031 మంది మహిళా ఓటర్లు అధికంగా వున్నారు.ఇంతవరకు జరిగిన ఎన్నికలో జానారెడ్డి ఐదు సార్లు కాంగ్రెస్‌లో రెండుమార్లు టీడీపీలో విజయం సాధించారు.నాలుగు సార్లు ఓటమి పాలయ్యారు. ఒకసారి గుండెబోయిన రామ్మూర్తి యాదవ్, నోముల నర్సింహయ్య ప్రస్తుతం నోముల భగత్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఈసారీ 2023 నియోజకవర్గంలో ఏ పార్టీ పాగా వేస్తుందో వేచి చూడాల్సిందే.



అభివృద్ధి ,సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

- ఎమ్మెల్యే అభ్యర్థి గొంగడి సునీత

నవ తెలంగాణ-బొమ్మలరామరం

సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగడి సునీత మహేందర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ లు అన్నారు.శనివారం మండలంలోని చీకటి మామిడి గ్రామానికి చెందిన యువకులు భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి వారు ఆహ్వానించారు. చీకటిమామిడిలో గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ విజయవంతంగా అమలు చేశారన్నారు.సబ్బండ వర్గాలకు అభివృద్ధి చేకూర్చేలా కెసిఆర్ ప్రకటించిన ఎన్నో అభివృద్ధి పథకాలు ఉన్నాయని, సంక్షేమానికి ప్రత్యక్షంగా పెద్ద పీట వేశారని అన్నారు. రాబోయే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అమరులను యాది చేసుకుందాం

- హక్కులకై పోరాడుదాం
- కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

వతెలంగాణ-మిర్యాలగూడ

కల్లుగీత కార్మిక సంఘం 66 ఏండ్ల ఉత్సవాలు, సాంస్కృతిక సంబురాలు శనివారం సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న అధ్యక్షతన మిర్యాలగూడ పట్టణం (నందిపాడు టీఎస్ఆర్ గార్డెన్స్‌లో) లో ఘనంగా జరిగాయి.సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహపరిచాయి. జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో గీత కార్మికులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1957 అక్టోబర్ 19,20 తేదీలలో మొదటి రాష్ట్ర మహాసభ ఉమ్మడి రాష్ట్రంలో నేటి తెలంగాణ రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లా గార్లలో జరిగిందన్నారు. బొమ్మగాని ధర్మబిక్షం, ఎస్ ఆర్ దాట్ల నాయకత్వంలో గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి అనేక హక్కులు సాధించిందన్నారు.వారి స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల ఉపాధి, సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నేడు సంఘం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలకతీతంగా గీత కార్మికులను సమీకరించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు.సోదర సంఘాలతో కలిసి ముందుకు పోతున్నామన్నారు.సంఘం ఈ కాలంలో ఎక్స్‌గ్రేషియా పెంపు, వృత్తి పింఛన్, సభ్యత్వం,గుర్తింపుకార్డులు వృత్తిపన్ను రద్దు,నీరా పాలసీ, తదితర డిమాండ్లు సాధించుకున్నామన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు మాట్లాడుతూ నాడు సంఘం నాయకులు వేలం పాటల విధానానికి వ్యతిరేకంగా పోరాడి సొసైటీలను ఏర్పాటు చేశారన్నారు. మహిపూజ్ చట్టాన్ని రద్దు చేయించి చెట్టుపై హక్కు గీత కార్మికులకే కల్పించారన్నారు. వారి



త్యాగం మరువలేనిదన్నారు. గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం ు పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.గీత కార్మికులకు భూమి, కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వేముల కొండ పుల్లయ్య,ఉప్పలగోపాల్. రాచకొండ వెంకట్‌గౌడ్. మతాల లింగస్వామి,బొడ్డు లక్ష్మీ, కొప్పు అంజయ్య, జేరిపోతుల ధనంజయ్యగౌడ్, బంగారయ్య, కాకునూరి బసమయ్య, చెనగాని యాదగిరి, గునుగుంట్ల బుచ్చిరాములు,జాజుల అంజయ్య, కట్ల కృష్ణయ్య, బెల్లంకొండ దుర్గయ్య, ,నర్సింగ్ సైదులు, యాదగిరి, వీరయ్య, కల్లుగీత కార్మిక టీసీఎస్‌టీఎస్పీ సభ్యులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ కోసమే పనిచేస్తా.. పార్టీ మారను

- రాష్ట్ర నాయకులు దైద రవీందర్

నవ తెలంగాణ -నకిరేకల్

ఇక ముందు కూడా కోమటిరెడ్డి బ్రదర్స్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ కోసం, పార్టీ జెండా మోసిన ఎకార్యకర్తల కోసం పనిచేస్తానని తాను పార్టీ మారుతున్నానని ప్రచారం చేయడం సిగ్గు చేటని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పేర్కొన్నారు. శనివారం ఆయన నకిరేకల్లో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసినప్పటికీ అవమానించినా మౌనంగా భరిస్తూ కార్యకర్తలకు న్యాయం జరగాలని పోరాడుతూ పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు సేవ చేయాలనే రాజకీయాల్లో వచ్చి ఐదేళ్లుగా నకిరేకల్‌నియోజకవర్గంలో కాంగ్రెస్ కనుమరుగవుతున్న సమయంలో పార్టీ కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ జెండా మోస్తున్న కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.పార్టీ మారుతున్నాడంటూ తనపై దుష్ప్రచారం చేయడం ఇకనైనా మానుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

c m y k

గుట్ట ఆలయం మూసివేత

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట దేవస్థానంతో పాటు ఉప ఆలయాలు కూడా శనివారం నాలుగు గంటల నుండి నుండి మూసివేశారు.ఉదయం నుండి ఒంటిగంట వరకు యధావిధిగా నిత్య కార్యక్రమాలు నిర్వహించారు.మూడు గంటల నుండి నాలుగు గంటల వరకు ఆరాధన అర్చన కార్యక్రమాలు పూర్తిచేసి ద్వారా బంధనం చేపట్టారు.ఆలయ మూసివేత సందర్భంగా 4 గంటల నుండి ఐదు గంటల వరకు ఉండే బ్రేక్ దర్శనాలు కూడా రద్దు చేశారు.ఆదివారం ఉదయం ఆలయ సంప్రోక్షణ అనంతరం తిరిగి దర్శనాలు ప్రారంభిస్తారు .ఈ కార్యక్రమంలో ఈవో గీతారెడ్డి ప్రధాన అర్చకులు లక్ష్మీ నరసింహ చార్యులు ఏఈఓ. గజ్వేల్ రఘు అధికారులు పాల్గొన్నారు.

ఆపద సమయంలో అండగా ఉన్న పైళ్ల శేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

కరోనా సమయంతో పాటు ప్రతి ఆపద సమయంలో ప్రజలకు అండగా మా నాన్న భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఉన్నారని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కూతురు పైళ్ల మనీత రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం శాసనసభ ఎన్నికల్లో భాగంగా స్థానిక 19వ వార్డు కుమ్మరి వాడలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కుమ్మర్ల యొక్క స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పందిల్ల భాస్కర్, తాడూరి బిక్షపతి, ఇంఢ్ల శ్రీను, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, ఇట్టబోయిన గోపాల్, మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, గోమారి సుధాకర్ రెడ్డి, నాగారం సూరజ్, శివ, అజయ్, పద్మ పాల్గొన్నారు.



రిటర్నింగ్ అధికారులకు సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్‌పై శిక్షణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

కేంద్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఐటి అప్లికేషన్స్, ఎన్ కోర్ యాప్ ద్వారా నామినేషన్స్, స్క్రూటినీ, పోస్టల్ బ్యాలెట్, కౌంటింగ్ తదితర సాఫ్ట్ వేర్ అప్లికేషన్స్, యాప్ లపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ స్థాయి మాస్టర్ శిక్షకులు సయ్యద్ నసీర్ జమీల్, తదితరులు నామినేషన్ల, నామినేషన్ల పరిశీలన, గుర్తుల కేటాయింపు, వివిధ అనుమతుల మంజూరు, పోలింగ్ రోజు ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, సువిధ, ఎన్ కోర్ యాప్, ఓట్ల లెక్కింపు విధానంపై వివరిస్తూ, సందేహాలను నివృత్తి చేస్తూ, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, 97- ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి జి.వీరారెడ్డి, 94-భువనగిరి అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (తహశీలుదార్లు), తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఎన్‌డీఆర్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 9న ఆలేరు మండల కేంద్రంలో జరిగే అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పంగ రవి, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు మేకల. అండాలు, ప్రైవేట్ జిల్లా నాయకులు పంగ.నాగరాజు,పార్టీ శ్రేణులు మేకల .గాలయ్య.కె. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నారం పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోనిఎన్నారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థిని కుమారి లగ్గాల శివాని పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం తల్లిదండ్రులు లగ్గాల స్వామి -కళమ్మ పాఠశాలకు రూ.10వేల రూపాయల విలువ గల కంప్యూటర్ ప్రింటర్ ను బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజగోపాల్ మాట్లాడుతూ విద్యార్థిని తల్లిదండ్రులను అభినందించారు విద్యార్థినికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వి శివ ప్రసాద్, వి రమేష్, ఎం. వెంకటేష్, తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలును వెంటనే ప్రారంభించాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మార్కెట్లో పోసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి అన్నారు. శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ఈ సందర్భంగా



విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ-రైతులు ఆరుగాలం కష్టపడి పంటలు పండించి ధాన్యాన్ని మార్కెట్లో పోసి రోజులు గడుస్తున్నప్పటికీ పట్టాల రేట్లు పెరిగిపోవడం రోజుకు పట్టాకు రూ.20 - 30 చెల్లిస్తున్నారన్నారు. వారం రోజుల క్రితం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి తూకం వేయలేని పరిస్థితి గత పంటలో రైతులకు ధాన్యం మంచిగా లేదు అని సాకుతో రైతుల నుండి ధాన్యాన్ని కోతలు విధించారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ పంట కాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా ధాన్యం కొనుగోలు చేయాలని వారు అన్నారు

ధర్మసమాజ్ పార్టీ మండల కమిటీ కన్వీనర్‌గా అశోక్

నవతెలంగాణ-రామన్నపేట

ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ గా పందుల నరేందర్ ను శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో పార్టీ అధ్యక్షులు నల్ల నరేందర్ మహరాజ్ జిల్లా కన్వీనర్, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యాతాకుల ఎంకన్న ఆధ్వర్యంలో కన్వీనర్లుగా మేడి మల్లేష్, నరసింహ మహరాజ్, ట్రెజరర్ గా నరేందర్, కమిటీ మెంబర్లుగా నాగరాజు మహరాజ్, వెంకటేష్, శ్రీరాములు, నవీన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం ధర్మసమాజ్ పార్టీ పనిచేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ సభ విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో కేసీఆర్ హాజరై, ఆదివారం నిర్వహించనున్న బహిరంగ సభ విజయవంతం చేయాలని, ఆలేరు మండలం గుల్లగూడెం గ్రామ సర్పంచ్, ఏసి రెడ్డి. మహేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరు నియోజకవర్గం నుండి పార్టీ యువజనకమిటీ, విద్యార్థి విభాగం,సోషల్ మీడియా కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండ్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గంపల. విజయకుమార్, జనరల్ సెక్రెటరీ భీమగాని. వెంకటేష్, యువజన అధ్యక్షులుగా మైలారం. శివసాయి,విద్యార్థి విభాగం అధ్యక్షులు, ఎర్ర. రాజశేఖర్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మేకల.భాను వార్డు సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ సీనియర్ నేతలను కలిసిన కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ అసెంబ్లీ టికెట్ తనకి కేటాయించిన సందర్భంగా శనివారం సి ఎల్ పి నేత కుందూరు జానారెడ్డి, నల్గొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డిని, ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి లను వారి నివాసాలకి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసిన భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

గడపగడపకు కాంగ్రెస్‌ఆరుగ్యారంటీ స్కీముల ప్రచారం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం పారుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా 6 గ్యారంటీ స్కీములను కాంగ్రెస్ మేనిఫెస్టోను శనివారం ప్రజలకు వివరించి చెప్పడం జరిగింది. బీర్ల ఐలయ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బాల మల్లేశం, కిసాన్ సెల్ కార్యదర్శి జూకంటి వీరయ్య గౌర బక్కయ్య, బొమ్మ గాని నర్సింలు, కొండల్ రెడ్డి ,భాస్కర్, కపిల్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.





నాగిరెడ్డిపల్లిలో పైళ్ల వనిత శేఖర్‌రెడ్డి ప్రచారం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

శాసనసభ ఎన్నికల్లో భాగంగా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సతీమణి పైళ్ల వనిత శేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జక్క కవిత రాఘవేందర్ రెడ్డి తో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్ని రకాలుగా అభివృద్ధి చేశారని అన్నారు. భువనగిరి ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్ రెడ్డిని మరొకసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జనగాం పాండు, చందుపట్ల మాజీ సింగిల్ విండో చైర్మన్ బల్లూరి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, పిన్నింటి మధు, బల్లూరు నర్సద, దేవేందర్, సబర్ కార్ వెంకటేష్ లు పాల్గొన్నారు.

అక్రమంగా స్తంభాలు నాటడంపై హైకోర్టు ఇంజక్షన్ ఆర్డర్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి పట్టణంలోని స్థానిక ఇండియా మిషన్ హైస్కూల్లో విద్యుత్ శాఖ అధికారులు పాఠశాల యజమానియానికి సంబంధం లేకుండా , ఎలాంటి అనుమతులు పొందకుండా సెలవు దినాలలో 11 కెవి విద్యుత్ స్తంభాలు పాఠశాల కాంపౌండ్ వాల్ లో నాటడం పట్ల ఇండియా మిషన్ సంస్థ ప్రెసిడెంట్ రేవా ఎస్ జూడ హైకోర్టును ఆశ్రయించారు. కాగా హైకోర్టు అక్టోబర్ 19వ తేదీన పనులు విద్యుత్ శాఖ పనులు నిలిపివేయాలని కోరుతూ ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినట్లు సంస్థ ప్రెసిడెంట్ రేవ ఎస్ జూడ తెలిపారు. అందుకు కారకులైన కాంట్రాక్టర్ సతీష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి లపై చట్టరీత్యా చర్యలు తీసుకొని, వారిని సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్‌కు గతంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తక్షణమే విద్యుత్ స్తంభాలను పాఠశాల కాంపౌండ్ వాల్ నుంచి తీసివేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కాగా పాఠశాల కాంపౌండ్ ఆవరణలో అక్రమంగా విద్యుత్ స్తంభాలు నాటడాన్ని నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో పాఠశాలకు మద్దతు తెలిపిన టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పోత్నాక్ ప్రమోద్ కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్, వైఎస్ఆర్‌పి జిల్లా అధ్యక్షులు ఎండి అత హర్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిండేటి స్టాన్లీ లకు ఇండియా మిషన్ హై స్కూల్ ప్రెసిడెంట్ రేవా ఎస్ జూడ కృతజ్ఞతలు తెలిపారు.

ఇండియా కూటమితో ముందుకు తీసుకుపోతాం

నవతెలంగాణ-భువనగిరి

మత రాజకీయాలకు అవినీతికి వ్యతిరేకంగా రానున్న ఎన్నికలలో బీజేపీని ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక వర్తక సంఘంలో ఆ పార్టీ పట్టణ మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికలలో ఇండియా కూటమితో కుదిరిన అవగాహన మేరకు ముందుకు పోతామన్నారు. రాష్ట్రంలో రాజకీయ అవగాహన తుది చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ అవగాహన మేరకు గ్రామ మండల జిల్లా స్థాయిలో సమావేశాలు జరుగుతాయన్నారు. భువనగిరి టిఆర్ఎస్ శాసనసభ్యులు పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాడని విమర్శించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ పట్టణంలో 2000 మందికి ఇంటి నివేశిత స్థలాలు పట్టాలు ఇచ్చి, ఇళ్ల నిర్మాణానికి రుణం ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత, సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, మండల కార్యవర్గ సభ్యులు ఉడత రాఘవులు, సోమన ఐలయ్య, చింతల పెంటయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షర్ఫుద్దీన్, చిక్క బిక్షపతి, దాసరి మారయ్య, తలారి చంద్రమౌళి పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -రాజాపేట

రాజాపేట మండలంలోనిపారుపల్లి గ్రామంలో వడపర్తి రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి కీర్తిశేషులు చీర బీరప్ప జ్ఞాపకార్థం వారి కుమారులు నవతెలంగాణ విలేఖరి చీర మహిపాల్ వారికి 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీర శ్రీని వాస్, బీసీ సంక్షేమం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్, మోటేచంద్రయ్య,జూకంటి వీరయ్య, జూకంటిరాములు, జానకిరాములు, గౌర బక్కయ్య,మోత్కుపల్లి నవీన్, అజ్గర్, బాల నర్సయ్య , తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
ఆదివారం | అక్టోబర్ 29,2023 | www.navatelangana.com



వికలాంగులకు నామినేటెడ్ పోస్టుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి

- ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

వికలాంగులందరికీ ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలని వికలాంగుల పెన్షన్ 10వేల రూపాయలకు చెల్లించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్ష కె.వెంకట్ డిమాండ్ చేశారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ వికలాంగులు ఎదుర్కొంటున్న 39 సమస్యపై వికలాంగుల డెకరేషన్ ప్రకటించామని డిక్లరేషన్ లో ఉన్నటువంటి అంశాలను రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు 25000 ప్రత్యేక అలవెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాల్లో వికలాంగుల రోస్టర్ ను పది లోపు తగ్గించేందుకు స్టేట్ సబర్డినెట్ సర్వీస్ రూల్స్ ని సవరించాలని డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. నామినేటెడ్ పదవులలో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ జిల్లా కోశాధికారి బొల్లేపల్లి స్వామి జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత జిల్లా నాయకులు సంజీవ శంకర్ చౌటుప్పల్ డివిజన్ కమిటీ నాయకుడు ప్రసాదం కృష్ణ, రాయగిరి, యాదగిరి, బాలరాజు, కన్నెబోయిన మంగమ్మ, రంగ సంతోష్, మంద బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

చిట్యాలలో చిరుమర్తి రోడ్ షో

- భారీగా తరలివచ్చిన ప్రజలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



నకిరేకల్ నియోజకవర్గంలో జరుగుచున్న ఎన్నికలు అహంకారానికి, అభివృద్ధికి మధ్య జరుగుతున్న పోరుగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అభివర్ణించారు. చిట్యాల మున్సిపల్ కేంద్రంలో శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాల యం నుండి కనకదుర్గ సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించిన అనంతరం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డితో కలిసి కనకదుర్గా సెంటర్‌లో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. ప్రశాంతతకు, రౌడీయిజానికి మధ్య ఈ పోరు జరుగుతుందన్నారు.వ్యవసాయం దండగ అనే స్థితి నుండి సీఎం కేసీఆర్ వ్యవసాయరంగానికి పెద్ద పీట వేసి వ్యవసాయం పండుగ అనే స్థితి వరకు తీసుకొచ్చారన్నారు.ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను అభివృద్ధి పథంలో తీర్చిదిద్దారన్నారు.9 ఏండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలందరూ కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు.చిట్యాల మున్సిపాలిటీని వీరేశం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నిధులు ఉండి కూడా అభివృద్ధి చేయలేకపోయారని విమర్శించారు. ఉదయ సముద్రం ప్రాజెక్టును ఏనాడు పట్టించుకోలేదన్నారు.శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చొరవతో పిలాయిపల్లి కాల్వ పనులు పూర్తి చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆది మల్లయ్యయాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, జిట్ట చంద్రకాంత్, ఇతర ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ బహిరంగ సభకు విస్తృత ఏర్పాట్లు

- పోలీసు నిఘాలో బహిరంగ సభా స్థలం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఈనెల 29న ఆలేరు పట్టణంలో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకి, విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున సుమారు 50 వేల వరకు ప్రజలు హాజరయ్యేలా రాష్ట్ర ప్రభుత్వ వైపు ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి.సునీత ,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మెన్ గొంగిడి మహేదర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా కమిటీ సభా విజయవంతం కోసం గత పది రోజుల నుండి చురుకుగా పనిచేస్తున్నారు.రాష్ట్ర అడిషనల్ సీపీ తరుణ్ జోషి ప్రభ స్థలాన్ని శుక్రవారం సందర్శించారు.సబ సందర్భంగా పోలీసులు తీసుకోవాల్సిన జాగ్రత్త అంశాల గురించి పోలీసులకు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ విప్, అలేరు శాసనసభ్యురాలు గొంగిడి. సునీత మహేందర్ రెడ్డి, తో ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద. బిక్షమయ్యగౌడ్ శనివారం సీఎం కేసీఆర్ బహిరంగ సభ జరిగే సభాస్థలి , హెలిప్యాడ్ దిగే ప్రదేశాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతిగా దేశంలోనే రైతులకు రైతుబంధు, రైతు బీమా లాంటి ఎవరు ఊహించని పథకాలను తీసుకొచ్చి, రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే అంధకారంలో ఉంటుందన్న వారందరి నోరు మూయించి, 24 గంటల ఉచిత కరెంటు సాధ్యమని చూపించిన మహోన్నత వ్యక్తి కెసిఆర్ అని, అలాంటి వ్యక్తికి ప్రతి ఒక్కరు మద్దతు పలకాలని అభిప్రాయపడ్డారు.తెలంగాణ ప్రజల కోసం అనుక్షణం ఆలోచించే కెసిఆర్ ని హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమం కొనసాగడం కోసం ,కారు గుర్తుకు ఓటు వేసి కేసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు . కేసీఆర్ మేనిఫెస్టో పేద ప్రజల అభివృద్ధికి 100% దోహదపడుతుందని అన్నారు.కాంగ్రెస్ మోసపూరిత గ్యారెంటీలు ఎవరు నమ్మరని, కర్ణాటక రాష్ట్రంలోనే నమ్మి మోసపోయామని కర్ణాటక రైతులు చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ వస్పరి. శంకరయ్య, ఆలేరు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట. మల్లేశం, కౌన్సిలర్ బేతి. రాములు, ముట కొండూరు వైస్ ఎంపీపీ, ఇల్లెందుల. మల్లేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ పత్తి.వెంకటేష్, నాయకులు కర్ర. అశోక్, మజర్,రామకృష్ణ ,రమేష్, నాగరాజు, రమణారెడ్డి , బీజీని .మధు, జూకంటి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ తోనే గ్రామాలభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి

నవ తెలంగాణ- భూదాన్ పోచంపల్లి

బిఆర్ఎస్ తోనే గ్రామాలు అభివృద్ధి నోచుకుంటాయని ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. శనివారం, పురపాలక కేంద్రం ముక్తపుర్ గ్రామంలో 1,2వార్డుల్లో రాష్ట నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి నవంబర్ 30నజరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఒట్టు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ నుండి మైనార్టీలు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ గులాబీ కండువాగప్పి ఆహ్వానించారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు.ప్రచారంలో పోచంపల్లి ఎంపీపీ మడుగుల ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి వైస్ చైర్మన్ లింగస్వామి.మున్సిపల్ కౌన్సిలర్, వేణుగోపాల్ రెడ్డి,కౌన్సిలర్, దేవరాయ కుమార్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుతాడి సురేష్,వల్లపు విజయ్,గండబోయిన బాలరాజు పాల్గొన్నారు.



స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గ ఎన్నికల సామగ్రి, ఈవీఎం,వీవీప్యాట్స్ భద్రపరచిన స్ట్రాంగ్ రూం హెచ్చరిక అలారం శనివారం ఉదయం ఆకస్మాత్తుగా మోగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే నల్లగొండ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆర్వి కర్ణన్‌కు నియోజకవర్గం ఎన్నికల అధికారి, ఆర్డీఓ బి.చెన్నయ్య తెలియజేశారు. కలెక్టర్ కర్ణన్, జిల్లా పోలీస్ సూపరింటండెంట్ కే.అపూర్వరావు, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సమక్షంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు రాగా స్ట్రాంగ్‌రూం తాళాలు తీసి పరిశీలించారు.పొగ వస్తేనే అలారం మోగే సాంకేతిక విధానం ఉంది. రూంలో ఎలాంటి పొగ వచ్చిన ఆనవాలు లేకపోవడంతో ఎన్నికల అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.అలారం బిగించే సమయంలో సాంకేతకంగా పొరపాటు జరగడం వల్ల అలారం మోగిందని, సాంకేతిక లోపాన్ని సరిచేసి తిరిగి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూంకు సీల్ వేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ అధ్యక్షుడు ఎం.ఎ.సలీం, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తిరునగరు భార్గవ్, బీఎస్పీనాయకులు పి.దినేష్, ఆప్ నాయకులు ఎండి కుతుబుద్దిన్, ఎఐఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫరూక్, టీడీపీ కాసుల సత్యం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల్ పురుషోత్తమరెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు ఎం.రావినాయక్ లున్నారు.

విద్య, వైద్య, భూమికి దూరం చేస్తున్న మనువాద బీజేపీ ప్రభుత్వం

- వ్యకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు

నవతెలంగాణ-భువనగిరి



76 ఏండ్ల స్వాతంత్ర్య భారత దేశంలో నేటికీ దళితులు అంటరానితనం, కులవివక్ష ,దాడులు, హత్యలు, లైంగికదాడులకు గురవుతూనే ఉన్నారని కేంద్రంలో పరిపాలన చేస్తున్న మతోన్మాద, మనువాద బీజేపీ ప్రభుత్వం నేటికి దళితులను భూమికి, విద్యకు, వైద్యానికి, సంపదకు దూరం చేస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు విమర్శించారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో దళిత సమ్మిట్ లో భాగంగా ఏఐఏడబ్ల్యూయు, పీఎంసీ, కేవీపీఎస్, డీబీఎస్‌యు, బీకేఎంయు, డీహెచ్‌పిఎస్ సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు అమలు , దళితులపై దాడులు, లైంగికదాడులు, దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్లల సాధన కోసం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటుపరం చేస్తూ విద్యా, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున ప్రయివేటు రంగాన్ని అమలు చేస్తూ ఆ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. దేశంలో, రాష్ట్రంలో వేలాది ఎస్సీ, ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు ఖాళీ ఉన్న ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో మూడున్నర లక్షల కుటుంబాలకు సెంట్ భూమి లేదని చెప్పిన ఈ ప్రభుత్వం కేవలము 6000 కుటుంబాలకు పనికిరాని భూమిని పంపిణీ చేసి చేతులు దులుపుకున్నదని విమర్శించారు. ఇప్పటికైనా దళితుల పై జరుగుతున్న దాడులను, కులవివక్షతను అరికట్టాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో జస్టిస్ పున్నయ్య గారి జీవోలను అమలు చేసి భూమిలేని ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ప్రభుత్వ భూములను పంచాలని డిమాండ్ చేశారు. డీబీఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ దేశంలో దళితుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, కులాంతర వివాహాలు చేసుకుంటున్నా జంటలకు రక్షణ కల్పించడానికి ప్రత్యేకమైన చట్టం తీసుకురావాలన్నారు. డిసెంబర్ 4న నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో వేలాదిగా దళితులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పీఎంసీ రాష్ట్ర కార్యదర్శి సురుపంగ శివలింగం, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ, తెలంగాణ దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు పల్లెర్ల వెంకటేశం, బీకేఎంయు జిల్లా అధ్యక్షులు ముత్యాలు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి సందెల రాజేష్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు దయాకర్, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు సల్లూరి కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు సిర్పంగి స్వామి, కూకుట్ల చొక్కాకుమారి, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, కొండాపురం యాదగిరి, సిలివేరి ఎల్లయ్య, బొల్లెపల్లి కిషన్, కలుకూరి రామచందర్, ఎర్ర ఊషయ్య, బండారి శ్రీరాములు ప్రజా సంఘాల నాయకులు నేరడ స్వామి, ఎర్రోళ్ల లింగస్వామి పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి చూపించిన రంగన్న

- గుర్రంబోడు లిఫ్ట్ నిర్మాణం
- హుజూర్‌నగర్‌కు కృష్ణాజలాలు,ఫిల్టర్ బెడ్
- మఠంపల్లి-దామరచర్ల రహదారి కృష్ణానదిపై వంతెన రూపకల్పన

నవతెలంగాణ-మఠంపల్లి



హుజూర్‌నగర్ నియోజకవర్గం 2009కి ముందు మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉండేది 1994,2004లో రెండు పర్యాయాలు సీపీఐ(ఎం) తరపున గెలిచిన సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలోని అతిపెద్ద నియోజకవర్గంగా వుంది. హుజూర్‌నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల, మఠంపల్లి, చిలుకూరు మండలంలోని మేజర్ గ్రామాలు మిర్యాలగూడ నియోజకవర్గంలో కలిసి ఉండేవి. ఆనాడు నియోజకవర్గాలకు తక్కువగా నిధులు వచ్చేవి.రంగన్న ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అనేక హామీలను నెరవేర్చారు.1994లో గెలవగానే అప్పటికి మూడు దశాబ్దాలపైగా సాగర ప్రాజెక్టు ముంపువాసుల కష్టాలు తీర్చేందుకు గుర్రంబోడులో రూ.3.50కోట్లతో లిఫ్టు నిర్మించి కుడి, ఎడమ కాలువలు ఏర్పాటు చేయించి 2700 ఎకరాల బీడు భూములను సాగులోకి తెచ్చి గిరిజనుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారు. మఠంపల్లి-దామరచర్ల వరకు రహదారి నిర్మించి మిర్యాలగూడ చలకుర్తి రెండు నియోజకవర్గాల మధ్య 60 కిలోమీటర్ల దూరం తగ్గించారు. హనుమంతులగూడెం గ్రామస్థులు వాగు దాటే క్రమంలో మనుషులు, పశువులు వాగులో పడి మృత్యువాత పడుతున్నారని, అదే విధంగా ఆగ్రామం మఠంపల్లి మండలంలో ఉండడంతో గ్రామ ప్రజలు మండలకేంద్రానికి రావాలంటే గరిడేపల్లి,హుజూర్‌నగర్ మీదుగా మఠంపల్లి రావాల్సి వస్తుందని చాలా సమయం వృథా 45 కిలోమీటర్ల పైగా రావాల్సి వస్తుందని ఆలోచించి కల్మలచెర్వు నుండి కొత్తతండా వరకు రహదారి నిర్మించి,ప్రాజెక్టుపై వంతెన నిర్మించిన ఘనత రంగన్నది.హుజూర్‌నగర్ పట్టణంలో తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజల దాహార్తి తీర్చేందుకు మట్టపల్లి నుండి హుజూర్ నగర్ వరకు కృష్ణా జలాలు తెప్పించిన ప్రజాప్రతినిధి రంగన్న. హుజూర్‌నగర్‌కు సరఫరా అవుతున్న బేతవోలు చెరువు నీరు కలిసి పోతున్నాయని ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేయించిన ఘనత రంగన్నదే.ప్రస్తుతం ఉన్న మున్సిపాలిటీ భవనం,50 పడకల హాస్పిటల్ నిర్మించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. నియోజకవర్గంలో పాఠశాలలు, మంచినీటి హైలెవల్ ట్యాంకుల నిర్మాణం, రహదారులు, బస్టాండ్‌లు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేశారు. నేడు మట్టపల్లి వద్ద కృష్ణానదిపై నిర్మించిన వంతెన రూపకల్పన చేసిందీ ఆయనే.2004లో నల్గొండ, గుంటూరు, ఖమ్మం వంటి జిల్లాలోని 27 మంది ఎమ్మెల్యేలతో సంతకాలు చేయించి రూ33 కోట్లతో వంతేన నిర్మించేందుకు కృషి చేసారు. టెండర్ కూడా పిలిచారు సాంకేతిక కారణాలతో నిలిచిపోయింది. అనంతరం నియోజకవర్గం వేరైనా తర్వాత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రంగన్న ప్రతిపాదించిన చోటనే వంతెన నిర్మాణం పూర్తి చేయించారు. సైదిరెడ్డి వచ్చిన తర్వాత అప్రోచ్ రోడ్డు వేయించి ప్రారంభించారు.వెరసి నియోజక వర్గంలో మేజర్ పనులు సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధి రంగన్న హయాంలోనే అయ్యావనేది వాస్తవం.



రైతుల గోస మీకు పట్టదా

- అధికారులంతా ఏం చేస్తున్నారు
- ఒక్కసారైనా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారా
- మిల్లర్ల మాఫియాను అరికట్టేది ఉందా లేదా?
- జెడ్పీ సమావేశంలో చైర్మన్ బండ నరేందర్ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు పడే బాధ అంతా ఇంతా కాదని మిల్లర్లు ఇష్టం వచ్చిన కాడికి తరుగు తీస్తూ, దళారులు చెప్పిన వారి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ ట్రాన్స్ఫర్ట్ లోను నానా రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని జెడ్పీచైర్మెన్ బండ నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు ధాన్యాన్ని విక్రయించడానికి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే మిల్లర్లు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారని అలాంటప్పుడు అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. శనివారం జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి అధ్యక్షతన జెడ్పీ సమావేశ మందిరంలో జెడ్పీ 1, 2, 4, 7 వస్థాయి సంఘ సమావేశాలు, వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దలు అధ్యక్షతన 3వ స్థాయి సంఘ సమావేశం, నారా బోయిన స్వరూపారాణి ఆధ్వర్యంలో 6 వ స్థాయి సంఘ సమావేశం జరిగాయి. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి మాట్లాడారు. పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు సిండికేట్ గా మారి మిల్లర్లకు మద్దతు తెలుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు నానా ఇబ్బంది పడుతున్నప్పుడు తమ వల్ల సమస్య పరిష్కారం కానప్పుడు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లాల్సిన అవసరం లేదా అన్నారు. ఇప్పటివరకు ఎన్నిసార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లారని అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి 2000 రూపాయలను తీసుకుంటూ, రైతులకు 1800 రూపాయలు మాత్రమే ఇస్తామని చెబుతున్నా మిల్లర్లకు ఎలా టెండర్లను అప్పగిస్తారంటూ మండిపడ్డారు. ఆరవ స్థాయి సంఘ చైర్ పర్సన్ నారా బోయిన స్వరూప రాణి మాట్లాడుతూ పేదలైన నాయి బ్రాహ్మణులకు ఉచిత కరెంటు పై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పలువురు జెడ్పీటీసీలు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటిలో పురుగులు వస్తున్నాయని, తాగునీరు వచ్చే పైపులైన్లు లీకై నీరు కలుషితం అవుతుందని నీటి ట్యాంకులను శుభ్రం చేసిన దాఖలాలు లేవని అన్నారు. ఈ కార్యక్రమంలోజడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి,జిల్లాలోని వివిధ శాఖల అధికారులుతదితరులు పాల్గొన్నారు.

శ్రీగాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థికి తైక్వాండోలో బంగారు పతకం

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈ నెల 27న నల్లగొండ వ ం వ ే తాా ్మ గా ం దీ. య ు ం వా ని వ రి ్శ టీ లో నిర్వహించిన కాలేజీయేట్ టోర్నమెంట్ అండ్ ఐయుటీ సెలక్షన్స్ లో భాగంగా నిర్వహించిన తైక్వాండో పోటీల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలలో బీఎస్సీ బీజడ్‌సీ మూడో సంవత్సరం చదువుతున్న బొడ్డుపల్లి హేమంత్‌కుమార్ అండర్ 68 కిలోల విభాగంలో పాల్గొని బంగారు పతకం సాధించాడు. రాజస్థాన్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. శనివారం కళాశాలలో ప్రతిభ కనబర్చిన హేమంత్‌కుమార్‌ను కళాశాల చైర్మన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాశ్‌రెడ్డిలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల విద్యార్థి హేమంత్‌కుమార్ బంగారు పతకం సాధించడం సంతోషకరంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు హరికృష్ణ, అనంతచారి, సంతోష్‌కుమార్, శ్రీనివాస్, తిరుమలేశ్, అనూష, జ్యోతి, సంధ్య, ఫైమిద పాల్గొన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

- డ్రైవర్ మృతి ఎనిమిది మంది కి గాయాలు

నవతెలంగాణ-నార్కట్ పల్లి



మండల పరిధిలోని ఏపీ లింగోటం గ్రామ శివారులో జాతీయ రహదారి 65 పై టైర్ పంచర్ కావడంతో ఎలాంటి సూచికలు లేకుండా రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో బస్సు డ్రైవర్ మృతి చెంది 8 మందికి గాయాలైన సంఘటన శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సైదా బాబు తెలిపిన వివరాల ప్రకారం...తెల్లవారుజామున 3 గంటలకు, జాతీయ రహదారి 65 పై ఏపీ లింగోటం, ఔట్ స్కర్ట్స్ వద్ద టైర్ పంచ ర్ కావడంతో సాంకేతిక లోపంతో రోడ్డుపై ఎలాంటి సూచికలు లేకుండా ఆగి ఉన్న లారీని బీహెచ్ఈఎల్ టీఎస్ ఆర్టీసీ బస్సు హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళుతున్న సూపర్ లగ్జరీ బస్సు రోడ్డుపై ఆగి ఉన్న. లారీని ఆర్టీసీ బస్సు వెనకనుంచి ఢీకొట్టింది. బస్సు డ్రైవర్ ఎర్ర నారాయణ (49) అక్కడికక్కడే మరణించాడు. 8 మంది కి బస్సు లో ప్రయాణికులు గాయపడ్డారు. గాయపడిన వారిలో చేత నాయక్, రవి, ధనవత హరీష్, బీర్ బాల్ విష్ణయ్ ,హిమబిందు, వంశీ సుమతి,శ్రీధర్ ఉన్నారు. క్షతగాత్రులను . నార్కట్‌పల్లి కామినేని హాస్పిటల్‌కి తరలించారు, మృతుని బామ్మర్ది. గుంటి ఆశీర్వాదం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

సీఎం సభకు అన్ని ఏర్పాట్లూ పూర్తి

- 12:00కు రానున్న సీఎం
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ , ఎన్నికల పరిశీలకులు, ఎమ్మెల్సీ రవీందర్రావు, బీఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి తదితర నాయకులతో కలిసి పట్టణంలోని కట్ట కొమ్ముగూడెం రోడ్డులో 65 నెంబర్ జాతీయ రహదారి సమీపంలో ఏర్పాటు చేసిన సభాస్థలిని వారు పరిశీలించి మాట్లాడారు.మధ్యాహ్నం 12 గంటలకు సీఎం కేసీఆర్ సభాస్థలికి చేరుకుంటారని అన్నారు. ప్రజా ఆశీర్వాద్ సభకు సుమారు 70 నుండి 80 వేల మంది ప్రజలు నాయకులు పాల్గొంటారని తెలిపారు. ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఆశీర్వాద సభను విజయవంతం చేయాలనికోరారు. అనంతరం బహిరంగ సభ వద్ద భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే పరిశీలించారు. సిబ్బందికి సూచనలు చేసి ఎక్కడ కూడా సమస్యలు తలెత్తకుండా పని చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ, పునరుద్దరణ, వాహనాల మళ్లిపుంపు, పార్కింగ్ స్థలాల వద్ద వాహనాల నిలిపివేత లాంటి అనేక అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు.బందోబస్తు నందు అదనపు ఎస్పీలు, నలుగురు డీఎస్పీలు, 10 మంది ఇన్‌స్పెక్టర్లు, 35 మంది ఎస్సైలు, 400 మంది సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

తిరుమలగిరి : తుంగతుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ పాల్గొనే సమర శంఖారావం సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సభా స్థలం, స్టేజీ, హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గడిచిన 9 ఏండ్లలో జరిగిన అభివృద్ధి పనులు ప్రభుత్వ అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన తీరును వివరించేందుకు, రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి పనుల వివరించేందుకు రాబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను సీఎం కేసీఆర్ తెలియజేయనున్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో తుంగతుర్తి నియోజకవర్గం 9 మండలాల నుంచి ప్రజలు భారీగా సభకు తరలించాలని లక్ష్యంగా పెట్టుకుంది. గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించారు. సీఎం పర్యటన సందర్భంగా పట్టణంలో కొత్తశోభ సంతరించుకుంది. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎస్పీ రాహుల్‌హెగ్డే సభా ప్రాంగణాన్ని పరిశీలించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల మళ్లింపు, పార్కింగ్ స్థలాల వద్ద వాహనాలు నిలిపివేత లాంటి అనేక అంశాలపై సిబ్బందికి సూచనలు తెలిపారు. బందోబస్తులో ఐదుగురు డీఎస్పీలు, 10 మంది సీఐలు,42 మంది ఎస్సైలు, మొత్తంగా 400 మంది సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహించనున్నారు.

సమర శంఖారావం సభకు... అంతా సిద్ధం



అవినీతికి నిలయంగా మంత్రి జగదీశ్‌రెడ్డి

• బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అవినీతికి నిలయంగా మారారని బీఎస్పీ సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్ ఆరోపించారు.శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరిన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు.బహుజన బిడ్డగా తనను గుర్తించి ప్రతిఒక్కరూ తన గెలుపు కోసం కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి చెందుతాయని భావిస్తే అగ్రకులాలకు చెందిన నాయకులు అభివృద్ధి చెందారని విమర్శించారు.కేసీఆర్ దళిత ముఖ్యమంత్రి చేస్తానని పదేండ్లపాటు పాటు రాజ్యమేలాడని ఆరోపించారు.దళితులకు మూడెకరాల భూమి, ప్రతి పేదవారికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, ఇంటికి ఒక ఉద్యోగం పేరుతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు.తెలంగాణ కోసం ఏర్పాటుచేసిన టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి తెలంగాణ సొమ్మును ఇతర రాష్ట్రాల నాయకులకు అందిస్తున్నారని ఇలాంటి పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.2014 కు ముందు ఏమి లేని మంత్రి ప్రస్తుతం రూ.1.50 కోట్లతో కొనుగోలు చేసిన కార్లలో ఏ విధంగా ప్రయాణం చేస్తున్నారో నియోజకవర్గ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.మంత్రి తన బంధువు పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీ, కలెక్టరేట్ కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్ ద్వారా నియమించిన ఉద్యోగుల నుంచి ఒక్కొక్కరి వద్ద 3 లక్షల రూపాయలు చొప్పున వసూలు చేశారని ఆరోపించారు. కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణంలో సైతం 500 కోట్ల రూపాయల వరకు కుంభకోణం చేసినట్టు ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మోడ్రన్ మార్కెట్ కాంప్లెక్స్‌లో వ్యాపారులు వ్యాపారం చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో 6వ వార్డు కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగానాయక్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు చాంద్‌పాషా, బీఎస్పీ జిల్లా నాయకులు ఆవుల అంజయ్య, పెన్‌పహాడ్ మండల అధ్యక్షులు భీమపంగు రాజు తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి గణిత ఒలంపియాడ్‌లో జయ విద్యార్థుల హవా

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జయ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయిలో నిర్వహించిన ఏఎమ్ టి గణిత ఒలంపియాడ్‌లో మొదటి లెవెల్లో ఉత్తమ ప్రతిభను కనపరిచి రెండవ లెవెల్‌కు అర్హత సాధించి ప్రతిభ కనబరిచారని ఆ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ శనివారం తెలియజేశారు. జాతీయస్థాయిలో నిర్వహించిన గణిత ఒలంపియాడ్‌లో 15 మంది విద్యార్థులు రెండవ లెవెల్ కు అర్హత సాధించారు. ప్రైమరీ లెవెల్ నుండి 02, సబ్ జూనియర్ లెవెల్ నుండి-09, జూనియర్ లెవెల్ నుండి-04 మంది అర్హత సాధించారు.5వ తరగతి నుండి ఎస్ కె జాహిద్,6వ తరగతి నుండి పి నేత్రారెడ్డి,7వ తరగతి నుండి కె శ్రీచరణ్, ఎస్ కె ఇమియాజ్, కె అభిజ్ఞ, యం తూర్పిక, వి కీర్తన. 8వ తరగతి నుండి ఇ నిపున్ రెడ్డి, ఎస్ కె హీరాతన్వీర్, జి లలిత్ ఆదిత్య, ఎ హసిత, 9వ తరగతి నుండి సిహెచ్ అక్షయ్, జి రాకేష్, ఎ వేదా 10వ తరగతి నుండి జి లోకేష్ లు ఉన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ డైరెక్టర్లు బింగి జ్యోతి , జెల్లా పద్మ ప్రదానోపాధ్యాయులు చిలువేరు వేణు ర్యాంకర్లను అభినందిస్తూ, జయ ఐటి ఒలంపియాడ్ ప్రోగ్రామ్ ద్వారానే ఈ ర్యాంకులు సాధించగలిగామని తెలిపారు. ఈ విద్యార్థులు రెండవ లెవల్లో కూడా ఉ త్తమ ప్రతిభను కనపరుచుటకు తమ ఉపాధ్యాయ బృందం ఎంతగానో కృషి చేస్తుందని, తమకు సహాయసహకారాలు అందిస్తున్న తల్లిదండ్రులకు , శ్రేయోభిలాషులకు పాఠశాల కరస్పాండెంట్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలి

• రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి



ఎన్నికల విధులను అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు.శనివారం నియోజకవర్గ కేంద్రంలో పీఓ, ఏపీఓ ,పోలింగ్ సిబ్బందికి బాలుర గురుకుల పాఠశాలలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించారు.ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ట్రెనింగ్ క్లాసులను ఆషామాషిగా తీసుకోవద్దన్నారు.పోలింగ్ డే సందర్భంగా పిఓలు తీసుకోవాల్సిన చర్యలు బాధ్యతపై మాస్టర్ ట్రైనర్లచే క్లుప్తంగా వివరించారు. ఎన్నికల కమిషన్ ప్రతి అంశంపై విధులకు సంబంధించిన నిబంధనలు జారీ చేసిందన్నారు.ఈ నేపథ్యంలో పీఓ బుక్‌లో పొందుపరిచిన నియమావళి ప్రకారంగా విధులు నిర్వహించాలన్నారు.మాక్‌పోలింగ్ సందర్భంగా పాటించాల్సిన అంశాల గూర్చి వివరించారు. మాక్ పోలింగ్ ఉదయం 5:30 గంటల లోగా పూర్తిచేయాలని, కనీసం ఇద్దరు ఏజెంట్లు తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు.కొందరు పీఓలు శిక్షణకు రాకుండా ఓవర్ కాన్ఫిడెన్స్‌తో తప్పులు చేస్తారని చెప్పారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలని,తప్పులు జరిగితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు.ఎన్నికల సమయంలో సస్పెండ్ చేస్తే ప్రభుత్వం కూడా పట్టించుకోదని తెలిపారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, తుంగతుర్తి తహసీల్దార్ యాదగిరిరెడ్డి, మద్దిరాల తహసీల్దార్ అమీన్‌సింగ్, తుంగతుర్తి డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల తహసీల్దార్లు, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం హుజూర్‌నగర్,గరిడేపల్లి మండలం పొనుగోడు కేతవారిగూడెం వేపలమాదారం నుండి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి వారందర్ని పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు హాజరై పార్టీలో పలువురు చేరుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మునగాల

ఈనెల 29న కోదాడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు సుంకర అజయ్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షులు తొగరు రమేష్ కోరారు. శనివారం మునగాల లో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లయ్య యాదవ్ అధ్యక్షతన, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు.మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రజలు,బీఆర్ఎస్ శ్రేణులు వేలాదిగా ప్రజా ఆశీర్వాదబహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మునగాల పీఏసీఎస్ చైర్మెన్ కందిబండ సత్యనారాయణ, తాడ్వాయి పీఏసీఎస్ చైర్మెన్ తొగరు సీతారాములు, కృష్ణానగర్ సర్పంచ్ వీరంరెడ్డి లింగారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి ఎలక వెంకట్‌రెడ్డి, పార్టీ నాయకులు గోపిరెడ్డి నాగిరెడ్డి, బత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాలస్తీన పై అమెరికా దురాహంకారంతో ఇజ్రాయిల్ దాడులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పాలస్తీనాపై అమెరికా దురహంకారంతో ఇజ్రాయిల్ తో దాడులు చేయిస్తున్నారని ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అన్నారు.ఆలేరు న్యూ డెమోక్రసీ కార్యాలయంలో పాలసీన-ఇజ్రాయిల్ పరిణామాలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ బాంబుల మోతతోల తో అక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టంగుటూరు సర్పంచ్ కే. సమరసింహారెడ్డి, ఏఐకేఎంఎస్, జిల్లా అధ్యక్షులు కళ్ళేపు .అడవయా నాయకులు ఇక్కిరి.సహదేవ్, మామిడాల. బాల మల్లేశం ,గడ్డం .నాగరాజ్, మారుజోడు. సిద్దేశ్వర , పంజాల. మురళి ఎలగందుల.సిద్ధులు మారుజోడు. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సోమవారం ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా అధికారులు వారికి కేటాయించిన విధులలో పూర్తిగా నిమగ్నమై ఉన్నందున రేపు 29వ తేదీ సోమవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించగలరని జిల్లా కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో

సమరశంఖారావం సభను విజయవంతం చేయాలని ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి

అక్టోబర్ 29 ఆదివారం తిరుమలగిరిలో జరగబోయే తుంగతుర్తి సమర శంఖారావం సభకు సీఎం కేసీఆర్ విచ్చేయుచున్న సందర్భంగా తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత గాదరి కిషోర్‌కుమార్ పిలుపుమేరకు తిరుమలగిరి మున్సిపాలిటీలో 2వ, 3వ, 14వ వార్డులలో నాయకులు కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ సమర శంఖారావ సభను విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు ఇన్‌చార్జి మహేశ్వరంసందీప్ జయరాం నేత,మూడో వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ జిల్లా కమిటీ సభ్యులు కందుకూరి





లక్ష్మయ్య, తిరుమలగిరి మాజీ మార్కెట్ చైర్మెన్ మూల అశోక్‌రెడ్డి, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మూల వెంకటరెడ్డి, మూడో వార్డు సభ్యులు ఎర్ర గణేష్, పరమేశు, రాజు, 14వ వార్డు సభ్యులు నిర్మల యాదగిరి, జేడిదాసు, గోపాలదాసు మల్లేష్, కందుకూరి అంజయ్య, చెడె రవి, విగ్నేష్, పత్తే పురం రవి, సునీల్, అరుణ్,మచ్చ రవి, వెంకటయ్య, రాజేష్,కందుకూరి లక్ష్మయ్య, పరుశురాములు, మహేష్, మధు, వినయ్, ఆది పాల్గొన్నారు.

ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈవీఎం యంత్రాల పనితీరుపై పీఓలు,ఏపీఓలు,సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలుర పాఠశాలలో 500 మంది ప్రొసీడింగ్ ఆఫీసర్లు అసిస్టెంట్ ఆఫీసర్లకు ఈవీఎంల పనితీరుపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన ఉద్యోగులు ఎన్నికలలో పకడ్బందీగా పారదర్శకంగా ఎన్నికల విధులను నిర్వహించాలని సూచించారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై ప్రొసిడింగ్ ఆఫీసర్లు అవగాహన కలిగి ఉండడంతో పాటు పోలింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ముందస్తుగా ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని ఆదేశించారు.మాకు పోల్ నిర్వహణ ఈవీఎం యంత్రాలు,బ్యాలెట్ కంట్రోల్ రూమ్,వివి ప్యాట్ల కనెక్షన్లు, మరమ్మతులకు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యాదగిరిరెడ్డి, మద్దిరాల తహసీల్దార్ అమీన్‌సింగ్, తుంగతుర్తి డిప్యూటీ తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ పాల్గొన్నారు.

బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నేడు ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ, ఆలేరు మండలం శర్వానాపురం గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 29వ తారీఖు ఆలేరులో జరగబోయే కేసీఆర్ బహిరంగ సభకు భారీ ఎత్తున జన సమీకరణకు గ్రామ శాఖ అధ్యక్షులు అంగడి బిక్షపతి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. ఇన్‌చార్జ్ మొరిగాడి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, గొంగిడి. సునీత మహేందర్ రెడ్డి గెలుపు కొరకు ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. బహిరంగ సభకు ప్రతి ఇంటి నుండి, ప్రతి ఒక్కరు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పీఏసీఎస్ చెర్మెన్ మొగులగాని మల్లేష్, మాజీ ఎంపీపీ కసాగళ్ల. అనసూర్య ,మొగులగాని. నర్సింహులు, గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు అంగడి.బిక్షపతి, వార్డు సభ్యులు బోడ.విజయ్,కందుల గోవర్ధన్, కన్నె నరేష్, సుధగాని .బాలయ్య, కన్నె. సోములు, కందుల. యాదగిరి, సల్లూరి. శ్రీను, తుంగ. ప్రభాకర్,ఎదు కృష్ణ, ఎదు సాయి, ఎదు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లాఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా వెంకటేశ్‌యాదవ్

నవతెలంగాణ-తుర్కపల్లి

యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొనికెన వెంకటేష్ యాదవ్ ను శనివారం నియమించారు. నియామక పత్రాన్ని పిసిసి మెంబర్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల అయిలయ్య అందించారు.ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పని చేస్తానని అన్నారు .ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్, మోహన్ బాబు నాయక్, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఆర్‌కు టికెట్ ఇవ్వకుంటే తిరుగుబాటు తప్పదు

నవతెలంగాణ-మద్దిరాల

. తిరుగుబాటు జరుగకముందే ఏఐసీసీ మేల్కోవాలని ప్రముఖ విద్యావేత్త సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్ అన్నారు.శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్రంలో జానారెడ్డి, దామోదర్‌రెడ్డి కంటే సీనియర్లు ఎవరున్నారన్నారన్నారు.తెలంగాణ కాంగ్రెస్‌లోనే అత్యంత జనాకర్షణ కల్గిన సీనియర్ కాంగ్రెస్ నేత దామోదర్‌రెడ్డి మాత్రమేనన్నారు.ఆలాంటి నేతకు మొదటి,రెండవ లిస్టులో స్థానం కల్పించక పోవడం కాంగ్రెస్ శ్రేణుల్లో బాధ కల్గించిందన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తిరుగులేని నేతగా 5సార్లు ఎమ్మెల్యేగా, 2సార్లు మంత్రిగా పనిచేసి శ్రీరామ్‌సాగర్ జలాలకోసం రక్తతర్పణం చేసి సూర్యాపేట జిల్లాను సస్యశ్యామలం చేసిన విషయం ప్రజలు మరచిపోలేదన్నారు.119 నియోజకవర్గాలలో 100 స్థానాలు డిక్లర్ చేసినప్పటికీ ఆర్డీఆర్ నియోజక వర్గం వాయిదా వేయడం జిల్లాకే అవమానమన్నారు. ఇప్పటికైనా అధినాయకత్వం సూర్యాపేట నియోజకవర్గాన్ని దామోదర్‌రెడ్డికి కేటాయించాలని, లేదంటే తీవ్రమైన తిరుగుబాటుకు గురికాక తప్పదని హెచ్చరించారు.

.విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

చెరువుగట్టు సబ్ స్టేషన్ నుండి కొత్త 11కేవ్ ఫీడర్ వేయుటకు 33%ఎజ% నార్కట్ పల్లి ఫీడర్ లో చెరువు గట్టు సబ్ స్టేషన్ కు నేడు (ఆదివారం) ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విధ్యుత్ సరఫరా లో అంతరాయము ఉంటుందని.సహాయక ఇంజనీర్ విధ్యుత్ శాఖ. కె చంద్రశేఖర్ రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు , చెరువు గట్టు, ఎల్లారెడ్డి గూడెం, షార్బాయిగూడెం, కొండపాక గూడెం వినియోగదారులు విషయాన్ని గమనించి సహకరించగలర నీ ఆయన కోరారు.కనగల్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి షాక్

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఈరటి అచ్చమ్మ,ఓర్సు అండాలమ్మా ఇరువురు మృతి చెందారు.శనివారం మాజీ శాసనసభ్యులు , ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం ఆదేశానుసారం గ్రామంలోని వీరేశం అభిమానులు వారి పార్థివదేహాలనుసందర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్థిక సహాయం ఐదు వేల రూపాయల చొప్పున ఇరువురి కుటుంబ సభ్యులకు అందజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం,నీలకంఠం లింగస్వామి, సాగర్ల నాగరాజు, అమన గంటి ఆంజనేయులు, నూతి వెంకటేశం ,ఎస్ఎంసి వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్ , తొలిచూరి సైదులు, ఓర్సు రాజ్ కుమార్,ఇరటి మహేష్ గంట్ల పుల్లారెడ్డి,గుండెపూరు లింగస్వామి, గుండెబోయిన నరసింహ, రాజు, మహేష్ , ఓర్సు రామచంద్రం,ఓర్సు ఇద్దయా, ఏర్పుల వెంకటేశం, మోర అచ్చయ్య, గుండెపూరు తిరుమలేష్, కాట0గణేష్, తదితరులు పాల్గొన్నారు.

చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ- నకిరేకల్

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నకరేకల్ పట్టణానికి చెందిన యువత స్వచ్ఛందంగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలోని పలు వార్డులలోనీ 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పాలడుగు సంపత్, నర్సింగ్ మహేష్, వంటేపాక ప్రసాద్, సమ్మెట నాగరాజు, కందికంటి బాస్కర్, నల్లగొండ కళ్యాణ్, దైద ఆదిత్య, నల్లగొండ అరుణ్, జిల్లా అంజి బాబు, జావిద్, అనిల్, శివ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, నాయకులు నడికుడి వెంకటేశ్వర్లు, చౌగోని సైదులు, పల్లె విజయ్ తదితరులు పాల్గొన్నారు.

చిరుమర్తి గెలుపు కోసం ప్రచారం

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని కోరుతూ స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో బీఆర్ఎస్ నాయకులు శనివారం గడప గడపకు ప్రచారం నిర్వహించి ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, దళితబంధు జిల్లా కో ఆర్డినేటర్ దైద పరమేశం. కౌన్సిలర్ పల్లె విజయ్. కవిత వీరు. నాయకులు మంగినపల్లి రాజు. రాచకొండ వెంకన్న, కొండ యాదగిరి, సున్నం మోహన్, గిద్దె అంజయ్య. చెరుకు వెంకటాద్రి. ఆరుట్ల శ్రవణ్, వంటపాక నరేష్, దైద అఖిల్, కొమిరె నదులు, పృథ్వీ, తిరుమలేష్, రాజా. ప్రసాద్, గౌతమ్. కల్యాణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ -నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంను గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ మహిళారాష్ట్ర జనరల్ సెక్రటరీ గాజుల సుకన్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని 4. 13వ వార్డులో గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు యల్లపురెడ్డి యాదగిరిరెడ్డి. గోగికార్ పరమేష్. పోతుల రాములు, బండపల్లి శ్రీనివాస్, చెంచల యాదగిరి. తిరందాస్ వీరయ్య, కె. రామకృష్ణ, పోతుల యాదగిరి, శ్రీనివాసరెడ్డి, ఎ.స్ కె. లతీఫ్, బి. సుజాత, వంగూరి వెంకన్న, శివరాం. పులిపాటి శ్రీనివాస్, వై. యాదయ్య సుధాకర్, ప్రవీణ్, వెంకన్న మల్లేశం, చిరంజీవి, రమేష్, సుచరిత, గఫూర్, చందర్,సైదులు, లింగయ్య, జయరాజ్ పాల్గొన్నారు.

మండల పరిధిలో ఫ్లాగ్‌మార్చ్

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

జరగబోయే అసెంబ్లీ ఎన్నికల గాను శాంతిభద్రతలు దృశ్య ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండల పరిధిలోని అడవిదేవులపల్లి, చిట్యాల ,బాలంపల్లి గామపంచాయతీలో శనివారం కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గ్రామాలలో తిరుగుతూ ప్రజల శాంతి భద్రతలు అవగాహన కోసం కవాత్ నిర్వహించినట్టు ఎస్సై హరిబాబు తెలిపారు.ఆయన వెంట వాడపల్లి ఎస్సై రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

దామరచర్ల :రానున్న ఎన్నికల నేపథ్యంలో దామరచర్ల మండలంలోని వాడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని శనివారం సీఆర్పీఎఫ్ పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.మండలంలోని వీర్లపాలెం, తాళ్లవీరప్పగూడెం, కల్లేపల్లి, పుట్టలగడ్డ, దామరచర్ల గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ రూరల్‌సీఐ సత్యనారాయణ,వాడపల్లి ఎస్ఐ ఎం.రవికుమార్, అడవిదేవులపల్లి ఎస్ఐ హరిబాబు, సీఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ బల్బీర్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ్‌పై అసత్య ప్రచారాలు మానుకోవాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై బీఆర్ఎస్ మంత్రులు,ఎమ్మెల్యేలు చేస్తున్న అసత్య ప్రచారాలను వెంటనే మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు.శనివారం పట్టణంలోని ఇందిరా సెంటర్‌లో బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను ఖండిస్తూ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను నామినేషన్ డే కన్నా ముందుగా నవంబర్ 2 నాటికి అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేయాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈసీని కోరారన్నారు.కాగా రాష్ట్రంలోని మంత్రులు, ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రభుత్వ పథకాలను నిలిపి చేయాలని ఈసీని కోరారని వక్రీకరించి అసత్య ప్రచారాలను ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూడా సమావేశం నిర్వహించి పలువురు నాయకులు ఈ విషయాన్ని ఖండించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శిఎరగాని నాగన్నగౌడ్, టీపీసీసీ ప్రతినిధి దొంగరి వెంకటేశ్వర్లు,టీపీసీసీ మాజీ సభ్యులు సాముల శివారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, నాయకులు కస్తాల శ్రావణ్‌కుమార్, గల్లా వెంకటేశ్వర్లు, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, తేజావత్ రాజా నాయక్, అమరబోయిన సతీష్, జక్కుల మల్లయ్య, సైదా మేస్త్రి, వల్లపుదాసు కృష్ణ గౌడ్, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, ముడెంగోపిరెడ్డి, సుంకరి శివరామ్‌యాదవ్, వెలిదండ వీరారెడ్డి, బొల్లెద్దు జైలు, కోడి ఉపేందర్ యాదవ్, కోల్లపూడి యోహాన్ వీర్లపాటి భాస్కర్, ఎడ్ల విజయ్, బెల్లంకొండ గురవ య్య,మేళ్లచెరువు ముక్కంటి, పాశం రామరాజు, చింతకాయల రాము, దొంతగానిజగన్, ఎడవల్లి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

పలువురు న్యాయవాదులు బీఎస్పీలో చేరిక

నవతెలంగాణ-సూర్యాపేట

నియోజకవర్గంలో అగ్రకులాలదే పెత్తనం సాగుతుందని, బీసీ నినాదంతో ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకొచ్చిన వట్టెజానయ్యయాదవ్‌కు న్యాయవాదుల తరపున మద్దతు తెలుపుతున్నామని సీనియర్ న్యాయవాది తంతెనపల్లి భిక్షమయ్యగౌడ్ తెలిపారు.శనివారం స్థానిక కస్తూరి బజార్‌లోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పేరుకే తప్ప నియంతృత్వ పాలన సాగుతుందన్నారు. రిజర్వుడు స్థానాల్లో మినహా ఇతర ప్రాంతాల్లో బీసీలు బడుగు, బలహీన వర్గాలు పోటీ చేసే అవకాశం లేదన్నారు. బీసీ నినాదంతో జానయ్య యాదవ్ సూర్యాపేట అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ తరపున పోటీ చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్, టీజేఎస్ పార్టీలకు చెందిన న్యాయవాదులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీఎస్పీలో చేరారు.వీరికి జానయ్యయాదవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్, న్యాయవాది బాణాల విజయ్‌కుమార్, న్యాయవాదులు మాంద్ర మల్లయ్యయాదవ్, సుంకరబోయిన రాజు, అనిశెట్టి రేణుక, సతీష్, కిషోర్, వేల్పుల అనిల్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కార్మికుల సమస్యలు ఎజెండాగా ఉండాలి

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

సంఘటిత, అసంఘటిత రంగాలలో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న కార్మికుల, ఉద్యోగుల సమస్యలను ఎన్నికల్లో పోటీ చేసే పార్టీల మ్యానిఫెస్టోలో చేర్చాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం. రాంబాబు రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.శనివారం సీఐటీయూ ఆత్మకూరు మండల కమిటీ సమావేశం మహాలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో జి.విజయ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వస్తు వుల ఎగుమతి,దిగుమతి హమాలిలు,వస్తు,ప్రజా రవాణాలో ప్రయివేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ పని చేస్తున్న వీరికి సంక్షేమబోర్డు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని,ప్రమాద బీమా రూ.10లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.స్కీమ్ వర్కర్లుగా మధ్యాహ్న భోజన పథకం కార్మికులు,ఆశా,అంగన్వాడీ, పశుమిత్రలుగా పని చేస్తున్నారని కార్మికులుగా గుర్తించాలని కోరారు.వారికి కనీసవేతనం నెలకు రూ.26వేలివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలకన్వీనర్ యాతాకుల వెంకన్న, మండల కమిటీ సభ్యులు పిండుగ శ్రీను, వీరన్న, అబ్బయ్య,బండారు నాగయ్య,జలగం భిక్షం,జైల్‌సింగ్,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మునగాల మాజీ జెడ్పీటీసీ

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డిఅన్నారు. శనివారం పట్టణంలోని మునగాల మాజీ జెడ్పిటిసి గరినే కోటేశ్వరరావు, నేలమర్రి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు, నర్సింహులగూడెం గ్రామానికి చెందిన 80 మంది కార్యకర్తలు, నడిగూడెం మండలకేంద్రానికి చెందిన వంద మంది కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లపై దాడులు

నవతెలంగాణ -భువనగిరి

పట్టణంలోని పలు హోటల్స్ పై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం .సుమన్ కళ్యాణ్ , సేఫ్టీ ఆఫీసర్ స్వాతి ఆకస్మికంగా దాడులు నిర్వహించారు.అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వారి దగ్గర నుంచి శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్‌ల్యాబ్‌కు పంపించారు. సేకరించిన ఆహార శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని ప్రజలకు అందించే ఆహారపదార్థాలు కల్తీ లేకుండాఆరోగ్యకరంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హెచ్చరించారు.

మధ్య దళారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-గుండాల

అనుమతులు లేకుండా ధాన్యం,పత్తి అక్రమ కాంటాలు వేస్తున్న మధ్య దళారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పెద్దపడిశాలలో జరిగిన సీపీఐ(ఎం) కార్యకర్తల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లోని వేబ్రిడ్జిల వద్ద ప్రభుత్వ లైసెన్స్ లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తూ తరుగు పేరుతో బస్తాకు రెండు కిలోలు,మ్యాచర్ లేదని క్వింటాల్ ధర కేవలం రూ.1800 లుగా నిర్ణయించి,కమీషన్లు ఖర్చుల పేరుతో కోతలు విధిస్తూ నగదు చెల్లింపులో తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి అక్రమ వ్యాపారులపై చర్యలు తీసుకొని మోసాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,ఎండి ఖలీల్,మల్లెబోయిన బాలయ్య,మాజీ ఉప సర్పంచ్ పోతరబోయిన అంజయ్య పాల్గొన్నారు.

రైస్‌మిల్ వేబ్రిడ్జిల ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణ శివారులో గల రైస్‌మిల్లులు వే బ్రిడ్జిలను తూనికల కొలతల శాఖ పౌర సరఫరాల శాఖల ఆధ్వర్యంలో శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ధాన్యం కొనుగోలు సీజన్ ప్రారంభం కావడంతో రైస్‌మిల్లులకు రైతులు ధాన్యం తీసుకెళ్లిన సమయంలో వే బ్రిడ్జిల వద్ద ధాన్యం తూకం తక్కువ వస్తుందని ఆరోపిస్తూ ఒక రైతు కలెక్టర్‌కు ఇటీవల ఫిర్యాదు చేసిన నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాలనుసారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. తూనికల కొలతల శాఖ నల్లగొండ జిల్లా అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ జావీద్, ఆర్ఐ సురేందర్‌సింగ్‌లతో కలిసి మిర్యాలగూడ పట్టణ శివారు యాద్గార్‌పల్లి రోడ్డులో గల సూర్యతేజ, ఆర్ఎస్‌వీ, శివసాయి, సూర్య రైస్ ఇండస్ట్రీస్ మిల్లులోని వేబ్రిడ్జిలను క్షుణ్ణంగా అధికారులు పరిశీలించారు.ఆయా వే బ్రిడ్జిలలో ధాన్యంతో కూడిన ట్రాక్టర్లను నిలిపివేసి తూకం, వేబ్రిడ్జిలపై బాటులను ఉంచి తూకాన్ని కంప్యూటరైజ్డ్ ద్వారా పరిశీలించారు. తనిఖీలు చేసిన తదుపరి తూనికలు కొలతల శాఖ జిల్లా అధికారి రామకృష్ణ విలేకర్లతో మాట్లాడుతూ మిర్యాలగూడలో తనిఖీలు చేపట్టిన నాలుగు రైస్‌మిల్లులోని ని వే బ్రిడ్జిలలో తూకంలో తేడా రాలేదని తెలిపారు. నిరంతరం తనిఖీలు కొనసాగుతాయన్నారు.

బీఆర్ఎస్ లో చేరికలు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గం లోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ , బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు శనివారం డీసీసీబీ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా వారందరికీ పార్టీ కండువాలు కప్పి పార్టి లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధమల రవి, చాడ సురేందర్ రెడ్డి ఆలేటి ధర్మారెడ్డ, బొమ్మలరామారం మండలం తిమ్మాపురం నుండి నాయిని అంజయ్య ,నాయని మల్లయ్య, దండు వెంకటేశం ,తుర్కపల్లి మండలం దత్త యిపల్లి నుండి బిజెపి నాయకులు సందీప్ శర్మ ప్రదీప్ శర్మ లు ఉన్నారు . ఈ కార్యక్రమంలో ఆలేరు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, కోలనుపాక సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి ,మదర్ డైరీ డైరెక్టర్ సోమిరెడ్డి ,నాయకులు మాంగాల నరసింహ ,దండు యాదగిరి ,మహేందర్ రెడ్డి ,వెంకటేష్ గౌడ్ మాధవరం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.